నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | మార్చి 01, 2024 | www.navatelangana.com

ఎస్టీపీ నిర్మాణ పనులను ప్రారంభించండి : నగర మేయర్ సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

ఎస్టిపి (మురుగు నీటి శుద్దీకరణ కేంద్రం) నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా పరిధి నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్ రామన్నపేటలో బల్దియా సహకారంతో ఆస్కి ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా (పైలట్ బేస్)ఏర్పాటు చేయనున్న ఎస్టీపీ నిర్మాణ స్థలాన్ని మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీ లించి ఏర్పాటు చేయుటకు ఆస్కి ప్రతినిధులకు తగుసూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అమత్ పథకంలో భాగంగా రామన్న పేట ప్రాంతంలో పైలెట్ బేస్‌గా ఎస్టిపిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ముంబైకి చెందిన అగ్రోమార్ఫ్ టెక్నాలజీ సొల్యూషన్స్ వారు ఆల్గే బేస్డ్ టెక్నాలజీ తో ప్రతి రోజు 1500 లీటర్‌ల మురుగు నీటిని శద్ధి చేస్తారని, ఏడాదిపాటు ట్రయల్ రన్ నిర్వహించి ఈ ప్రక్రియ విజయవంతమైతే మిగితా డివిజన్‌లలో ఏర్పా టు చేయడానికి కృషి చేస్తామన్నారు. డ్రైనేజీ పక్కనే యూనిట్ ఏర్పాటు వల్ల మురుగు నీటి సేకరణ సులభం అవుతుందని అగ్రోమార్ఫ్ వారికి బల్దియా తరపున పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆస్కి ప్రతినిధులు డాక్టర్ రాజ్‌మోహన్‌రెడ్డి, అవినాష్, ఓం ప్రకాష్, అగ్రో మార్ఫ్ ప్రతినిధి డాక్టర్ ఆకాంక్ష అగర్వాల్, స్థానికులు షఫీ, శ్రీరాములు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డీయస్సీలో ఉమ్మడి వరంగల్‌లో 1,381 పోస్టులు



నిరుద్యోగుల్లో చిగురించిన ఆశలు

- **నిరుద్యోగుల్లో చిగురించిన ఆశలు**

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గత పదేండ్లుగా టీచర్ పోస్టుల కోసం ఎదురుచూసిన నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారిలో ఆశలు చిగురించాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 1,381 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇందులో 1,248 పోస్టులు స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పిండిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎస్జీటి పోస్టులు కాగా, మిగతా పోస్టులు స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటి పోస్టులున్నాయి. బీఈడి పట్టభద్రులు, టీటీసి చేసిన అభ్యర్థులు ఎన్నో ఏండ్లుగా ఈ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 కొత్త జిల్లాల్లో మొత్తంగా 1,381 పోస్టులు ఖాళీగా వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు డిఎస్సీ తాజా నోటిఫికేషన్ విడుదల చేయడంతో బిఇడి పట్టభద్రులు హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 804 పోస్టులు ఎస్జీటి పోస్టులే వుండడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధికంగా వరంగల్ జిల్లాలోనే ఖాళీలు అధికంగా వున్నాయి. తరువాత మహబూబాబాద్ జిల్లాలో అధికంగా ఖాళీలుండగా, అత్యల్పంగా హన్మకొండ జిల్లాలో ఖాళీలున్నాయి.

వరంగల్‌లో అత్యధిక ఖాళీలు

వరంగల్ జిల్లాలో టీచర్ పోస్టులు అధికంగా ఖాళీగా వున్నాయి. 301 పోస్టులు జిల్లాలో ఖాళీగా వున్నాయి. స్కూల్ అసిస్టెంట్లు, ఎల్పీలు, పిఇటిలు, ఎస్జీటీలు కలిపి 275 పోస్టులు ఖాళీగా వున్నాయి. 26 పోస్టులు స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఎస్ఎ, ఎస్జీటిలు ఖాళీగా వున్నాయి. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు సైతం వరంగల్ జిల్లాలోనే అత్యధికంగా ఖాళీగా వుండడం గమనార్హం. జిల్లాలో 182 పోస్టులు ఖాళీగా వున్నాయి. వరంగల్ జిల్లా తరువాత మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. జిల్లాలో మొత్తం 243 పోస్టులున్నాయి. ఇందులో 146 పోస్టులు ఎస్జీటి పోస్టులు. 38 పోస్టులు స్కూల్ అసిస్టెంట్, 24 లాంగ్వేజ్ పండిట్స్, 8 పిఇటి పోస్టులు ఖాళీగా వున్నాయి. స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి స్కూల్ ఎడ్యుకేషన్ పోస్టులు 7, ఎస్జీటి పోస్టులు 20 ఖాళీగా వున్నాయి.

హన్మకొండలో అత్యల్పం

హన్మకొండ జిల్లాలో టీచర్ పోస్టుల ఖాళీలు అత్యల్పంగా వున్నాయి. జిల్లాలో 187 పోస్టులు మాత్రమే ఖాళీగా వున్నాయి. స్కూల్ అసిస్టెంట్లు 73, ఎల్‌పిలు 5, పిఇటిలు 7, ఎస్జీటి పోస్టులు 81 ఖాళీగా వున్నాయి. స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 21 పోస్టులు ఖాళీగా వున్నాయి. హన్మకొండ జిల్లా తరువాత ములుగు జిల్లాలోనే తక్కువ పోస్టులున్నాయి. ములుగు జిల్లాలో కేవలం 192 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇందులో 33 ఎస్ఎలు, 16 ఎల్పీలు, 1 పిఇటి, 125 ఎస్జీటీలు మొత్తం 175 పోస్టులు ఖాళీగా వుండగా, స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 17 పోస్టులు ఖాళీగా వున్నాయి.

జిల్లా	ఎస్ఎ	ఎల్పి	పిఇటి	ఎస్జిటి	మొత్తం	ఎస్ఎ స్పె. ఎడ్యు	ఎస్జిటి స్పె. ఎడ్యు	మొత్తం స్పె. ఎడ్యు	మొత్తం
వరంగల్	66	21	6	182	275	5	21	26	301
హన్మకొండ	73	5	7	81	166	4	17	21	187
జనగామ	50	21	7	118	196	5	20	25	221
మహబూబాద్	38	24	8	146	216	7	20	27	243
భూపాలపల్లి	41	20	7	152	220	4	13	17	237
ములుగు	33	16	1	125	175	3	14	17	192
మొత్తం	301	107	36	804	1,248	28	105	133	1,381

ఓటర్ల నమోదుపై అవగాహన కలిగి ఉండాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-వరంగల్

క్యాంపస్ అంబాసిడర్లు ఓటర్ల నమోదుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం కలెక్టరేట్‌లో క్యాంపస్ అంబాసిడర్‌గా గుర్తించిన విద్యార్థిని, విద్యార్థులతో జరిగిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఓటర్లలో సమర్ధవంతంగా చైతన్యం కల్పించేందుకు పలు సూచనలు చేశారు. కాలేజీలో బందాలుగా ఏర్పడి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ అవగాహనతో పాటు 18 ఏళ్ల పూర్తయిన యువతీ, యువకులు ఇప్పటి వరకు ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేయనట్లైతే ఫామ్-6 ద్వారా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. కాలేజీ పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలైన బస్‌స్టేషన్ , రైల్వే స్టేషన్, మార్కెట్ పరిసరాల్లో ఫ్లాష్ మాబ్, స్కిట్ తదితర వినూత్న కార్యక్రమాల ద్వారా ఓటర్లలో అవగాహన కల్పించి ఓటరు శాతాన్ని పెంచే విధంగా ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల సురక్షిత, భద్రతపై ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు. గత శాసనసభ ఎన్ని కల్లో పోలింగ్ శాతం తగ్గుటకు అర్బన్‌యూత్ కారణమని, త క్కువ వోటింగ్ జరిగిన పోలింగ్ కేంద్ర ప్రాంతంలో ప్రత్యేక వహించాలని అన్నారు.

రానున్న లోకసభ ఎన్నికల్లో ఇలాటి పరిస్థితులు పునరావతం కాకుండా ప్రజలు, యువకుల్లో చైతన్యం కల్పించాల న్నారు. ఓటు ప్రాముఖ్యతను తెలిసేలాజిల్లాలోని ప్రతి డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ప్రజలకు, యువతకు అవగాహన కల్పించుటకు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహ మూర్తి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా సైన్స్‌అధికారి డాక్టర్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ

- **బల్దియా ఇంచార్జీ కమీషనర్ ప్రావీణ్య**

నవతెలంగాణ-వరంగల్

ఆస్తి పన్నుపై 90 శాతం వడ్డీ మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని బల్దియా ఇంచార్జీ కమీషనర్ పి. ప్రావీణ్య అన్నారు. మున్సిపాలిటీల్లో ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలపై విధించిన వడ్డీలో 90 శాతం మాఫీ చేస్తూఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారని 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న వడ్డీ నుండి 90 శాతం మాఫీ చేస్తున్నట్లు, మిగతా 10శాతం వడ్డీని వన్ టైమ్ సెటిల్ మెంట్ (ఓటిఎస్)లో భాగంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జీఓ జారీకి ముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2024 మార్చి వరకు వడ్డీ, పెనాల్టీలతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన పన్ను చెల్లింపు దారులందరికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందని, వారు ఎలాంటి ఆందోళన చెం దాల్సిన అవసరం లేదని, చెల్లించిన 90శాతం వడ్డీ భవిష్యత్తు (తదుపరి) బిల్లులో సర్దుబాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సదవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.

మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యం : ఏపీఎం



నవతెలంగాణ-రాయపర్తి

డ్వాక్రా సంఘాల ద్వారా మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఏపీఎం కిరణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండలసమైక్య భవనంలో ఎస్‌హెచ్‌జీ సభ్యులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతి మహిళలను గుర్తించి నైపుణ్యాలకు అనుగుణంగా ఉండే వ్యాపారాలు చేసుకోవడానికి బ్యాంకుల, శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తున్నాము అని తెలిపారు. డ్వాక్రా సంఘాల వారికి మెరుగైన అవగాహన కనిపించి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ కో-ఆర్డినేటర్ ప్రేమ్ రాజ్ పాల్గొన్నారు.

'న్యూ ఇండియా లిటరసీ'ని విజయవంతం చేయాలి

- **వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-వరంగల్

త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం ప్రారంభంపై గురువారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఐఎల్‌పి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 15 ఏళ్లపైన వయస్సు గల నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. అక్షరాస్యతను పెంపొందించడం, క్రిటికల్ లైఫ్ స్కిల్స్, వత్తి నైపుణ్యాలను అభివృద్ధిపరచడం, ప్రాథమిక విద్య, చదువు కొనసాగించేలా చూడడం వంటి ఐదుప్రధాన అంశాలను ప్రామాణికం తీసుకొని ఇంటింటికి సర్వే నిర్వహించి జిల్లాలో 15ఏళ్ల పైబడిన 19,808 మందిని గుర్తించడం జరిగిందని, యూడైస్ యాప్ ద్వారా వారి వివరాలు నమోదు చేసి, ఆన్లైన్ ద్వారా బోధన తరగతులు నిర్వహించిన అనంతరం పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారినీ అక్ష రాస్యులుగా గుర్తించి సర్టిఫికేట్ అందజేయ బడుతుందని తెలిపారు. అక్షరాస్యులు కానివారు నేరుగా మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసు కోవచ్చునని, ఈ స్కీం ప్రధానంగా బోధన, అభ్యాసం కోసం స్వచ్ఛందంగా అందించే సేవలపై ఆధా రపడి ఉంటుందని, కావున వాలం టీర్లు కూడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని ఈ సంద ర్భం గా కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో డిఈఓ వాసంతి, డిఆర్‌డిఓ కౌసల్య, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా ఎస్‌టి సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి పుష్పలత, డిఐఓ మాధవరావు, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-గీసుగొండ

గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న మోటర్లను, బోర్లను మరమత్తులు చేసి తాగునీటి వనరులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఎంపిడివో కృష్ణవేణి ఆదేశాలు జారీ చేశారు. గురువారం మండల పరిషత్ మందిరంలో పంచాయితీ కార్యదర్శులు, మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో ఎంపిడివో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో కొత్త మోటర్లు కొనుగోలుకు, పైపులైన్ పొడిగింపు అవసరం వుంటే ఆర్‌డబ్లుఎస్ అధికారులకు ప్రతిపాదనలు చేరవేయాలన్నారు. గ్రామాల్లో పైపులైన్లు లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలి అధికారులను కోరారు.ఈ సమావేశంలో తహసీల్దార్ ఎండి. రియాజుద్దీన్, ఎంపీటీసీలు విరారా వు, బిక్షపతి, కో-ఆప్షన్ మెంబర్ రహీం, ఎంపిఓ అడేపు ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ వెంకటేష్, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ హిమకరణ్, ప్రత్యేక అధికారులు వడ్డేపల్లి రమేష్, విజయలక్ష్మి, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెంపకందారులకు నగదు బదిలీ అమలు చేయాలి : జీఎంపీఎస్



నవతెలంగాణ-ధర్మసాగర్

రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల అందరికీ నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శతబోయిన రమేష్, కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వం గొర్రెలు పంపిణీ చేయాలని కోరుతూ జీఎంపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బందం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలకు గొర్లపంపిణీ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లెటర్ రాస్తానని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా మీ సమస్యలు అసెంబ్లీలో మాట్లాడతారని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి లింగయ్య మాట్లాడుతూ జిల్లాలో 7318 మందికి గొర్ల పంపిణీ చేయవలసి ఉండగా ఇందులో 2225 మంది గొల్ల, కురుమలు అప్పులు తెచ్చి డీడీలు కట్టి సంవత్సరాలు అవుతున్నాయని వివరించారు. వీటిలో 1135 మందికి గొర్ల పంపిణీ చేసి,మిగతా 1079 మందికి గోర్లను పంపిణీ చేయకపోవడతో గొర్ల కాపర్లు తెచ్చిన డబ్బులకు వడ్డీలు తీవ్రంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం రూ.2 లక్షల నగదు బదిలీ ద్వార గొల్ల కురుమల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని కోరారు. గొర్లుమేకల మేత సందర్భంగా అనేక ప్రమాదాలు జరిగి చనిపోతున్నావారికి ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, చిగుర్ల చేరాలు, జిల్లా కమిటీ సభ్యులు నల్లబెట్టా చిన్న రాజు, పింజెర్ల రాజకుమార్, మండల కార్యదర్శి మామిళ్ల కుమార్, కొడారి చిరంజీవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు అండగా నిలవాలి

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కుడికాల భాస్కర్ అన్నారు. నర్సంపేట మార్కండేయ కాలనీలో కమిటీ బాధ్యులతో చేనేత ఐక్యవేదిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండి వారికి ప్రోత్సాహాలు అందించే విధంగా చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర భాస్కర్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, కార్యదర్శి సుభాష్, ఉపాధ్యక్షులు ఆడెపుకొమ్మాలు,ముఖ్య సలహాదారులు జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేశం, కమిటీ సభ్యులు అందే సాంబయ్య, శ్రీనివాస్, పుట్ట రాజు, కనక కుమారస్వామి, బయ్య రాము, జడల రాహుల్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నకి ప్రభుత్వం కృషి : కాంగ్రెస్



నవతెలంగాణ-పర్వతగిరి

మహిళా అభ్యున్న తే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కషి చేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని రావూరులో గురువారం ఆబర్ల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం రాజకీయరంగంలో కూడా వారికి ప్రత్యేక స్థానం కల్పించడానికి కృషిచేస్తోందన్నారు. అనంతరం మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సువర్ణ ఆధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ మహిళా అధ్యక్షురాలిగా చీకటి యాగలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా కందిగట్ల రేణుక, సహాయ కార్యదర్శులు గా కరుణ, భాగ్యలక్ష్మి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిక్షపతి, బండి సతీష్, శ్రీనివాస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు : కాంగ్రెస్



నవతెలంగాణ-ఆత్మకూరు

బీఆర్‌ఎస్ నాయకులకు మతి భ్రమించి మాట్లాడుతూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ అగ్రంపహాడ్ జాతరలో జరిగిన సంఘటనపై పోలీసు వారు బీఆర్‌ఎస్ నాయకుల గత కేసులు చరిత్ర చూసి సంఘటనపై విచారణ చేసి ఆ నాయకులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఆ కేసుకు కాంగ్రెస్‌కు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ నాయకులు మాపై కేసులు కాంగ్రెస్ ఎమ్మెల్యే, మంత్రులు చేయించారు అనడం సిగ్గుచేటన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే బిఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యేల రేవూరి ప్రకాశ్ రెడ్డి పై, పార్టీ నాయకుల పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బీరం సునందా సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజు, ఎంపీటీసీ అర్షం వరుణ్‌గాంధీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, జాతర చైర్మన్ శీలం రమేష్ యాదవ్, నాయకులు ఎండి.ఖాజా, రేవూరి జైపాల్‌రెడ్డి, ఓరుగంటి మహిపాల్‌రెడ్డి, కుక్కల రఘు, గుండెబోయిన శ్యాం, మత్తూరి రవీందర్, తాళ్ల కిరణ్, తణుగుల సందీప్, మాజీ సర్పంచ్‌లు కంచ రవికుమార్, నగెల్లి శ్యామేల్ మందపల్లి ప్రసాద్, గఫూర్, ఇమామ్, ఖాసిం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం హనుమకొండ కేయూ రోడ్ జంక్షన్ నుండి సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హనుమాన్ నగర్ నుండి కేయూ రోడ్ లోని శారద ఫంక్షన్ హాల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిరబోయిన కర్ణాకర్ సహా వేయి మంది బీఆర్‌ఎస్ నుండి సీపీ ఐలో చేరగా వారందరికీ పార్టీ కండువాలు కప్పి సిపిఐలోకి సాదరంగా ఆహ్వానించిన అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. అధికారం కోసమే పని చేస్తున్న పార్టీలకు ఎన్నికలపుడే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని, కానీ ఎర్రజెండా పార్టీలు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాయని అన్నారు. దేశంలో వందేళ్లుగా అనేక త్యాగాలతో పునీతమై సజీవంగా ఉన్న పార్టీ సీపీఐ అన్నారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం లక్షలాది మందిని సమీకరించి భూపోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ దని అన్నారు. హనుమకొండలో బీఆర్ భగవాన్‌దాస్ లాంటి నాయకులు పేదలను సమీకరించి గుడిసెలు వేయించారని, సిపిఐ నాయకులు పేదల గురించే ఆలోచిస్తారని అన్నారు. గాలి, నీరు, భూమి,ఆకాశం ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యమని అన్నారు. అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే ఉన్నా ప్రజలందరి గొంతుకగా నిలిచారని, కార్మిక, శ్రామికుల గళాన్ని వినిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, షేక్ బాష్ మియా, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఏశబోయిన శ్రీనివాస్, బుస్సా రవీందర్, కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, గన్నారపు రమేష్, గుండె బద్రి, లలిత, రమ, రవి, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డకు ఎందుకు వెళుతున్నారు..?

బీఆర్‌ఎస్ నాయకులు సమాధానం చెప్పాలి

హనుమకొండ : మేడిగడ్డకు బీఆర్‌ఎస్ నాయకులు ఎందుకు వెళుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ హయాంలోనే నిర్మించిన మేడిగడ్డ కుంగిందని, అన్నారం బ్యారేజీ లో పగుళ్లు ఏర్పడినాయని, పైగా మేడిగడ్డను బొందలగడ్డ అని కేసిఆర్ వ్యాఖ్యలు చేశారని, అలాంటి బొందలగడ్డకు ఎందుకు వెళుతున్నారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై నిపుణులు ఏది చెపితే అది చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం, మంత్రులు చెప్పారని, నిపుణులు త్వరగా తేల్చితే పరిష్కారం దొరుకుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణలోనే లోపాలున్నాయని స్వయంగా కాగ్ రిపోర్టులోనే అనేక లోపాలు ఎత్తి చూపారని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బీఆర్‌ఎస్ ప్రజలకు ఏ సమాధానం చెపుతారని ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి వద్ద 28వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మిస్తే గ్రావిటీ ద్వారా 16 లక్షల ఎకరాలకు నీరందేదని, నేడు 93వేల కోట్లతో కాళేశ్వరం నిర్మించినా సాదించిందేమిటని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు అధికారం లేకపోయే సరికి చిన్నపిల్లల మాదిరిగా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తో సిపిఐ ఎన్నికలలో కలవడం వల్లనే మంచి ఫలితాలు వచ్చాయని, కమ్యూనిస్టులు బలంగా ఉన్న చోట ఎక్కువ స్థానాలు గెలిచారని, రానున్న పార్లమెంటు ఎన్నికలలోనూ ఇండియా కూటమిని కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ దేనని అన్నారు. రాష్ట్రంలో సిపిఐ కి ఒక పార్లమెంటు స్థానం ఇవ్వాలని తాము కోరుతున్నామని, పార్లమెంటులోనూ తమ గొంతు వినిపించేదుకు ఎంపి స్థానాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. గడిచిన సింగరేణి ఎన్నికలలో ఏఐటీయూసి గెలవడంతో పాటు ఆర్టీసి, బ్యాంకు తదితర అనేక రంగాలలో బలంగా ఉన్నామని స్పష్టం చేశారు. కాగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలైన ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు,ప్రతి ఒక్కరి ఖాతాలో 15లక్షలు జమచేయడం లాంటివి నెరవేర్చకుండా ప్రజలకు అబద్దాలు చెప్పి, భావోద్వేగాలను రెచ్చగొట్టి తిరిగి అధికారంలోకి రావాలని చూస్తున్నదని, ప్రజలు ఈ సారి వారికి తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. బీజేపీ మతతత్వ విధానాలతో రాముని పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్నదని, ఐదు వేల ఏళ్ల క్రితమే రాముని చరిత్ర ఉందని, కొత్తగా బీజేపీ సాధించిందేమీ లేదని అన్నారు. అబద్దాలు, భావోద్వేగాలు పని చేయవని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. విజయ సారథి, నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, నాయకులు సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కమిషనర్‌గా అదనపు బాధ్యతలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ పీ ప్రావిణ్యకు రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ మహ నగర పాలక సంస్థ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రిజ్వాన్‌బాషా జనగామ జిల్లా కలెక్టరేట్‌కు స్థానచలనం కలగడంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఫుల్ అడిషనల్ బాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కాగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా కలెక్టర్ బాధ్యతను స్వీకరించక ముందు వరంగల్ జిల్లా గ్రేటర్ మున్సిపల్ కమిషనర్‌గా సుదీర్ఘకాలం విధులు నిర్వహించారు.

ఐసీఏఐ సేవలను మరింత విస్తృతపరుస్తా

బ్రాంచి నూతన చైర్మన్ భగవాన్‌దాస్ ముందాడా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఐసీఏఐ సేవలను మరింత విస్తృత పరిచి తన కర్తవ్యాన్ని చిత్త శుద్ధితో నిర్వహిస్తానని ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ భగవాన్ దాస్ ముందాడా అన్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ రాయబారపు హరికృష్ణ బాధ్యతలను భగవాన్‌దాస్ ముందాడకు అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ కార్యాలయాన్ని తన హయాంలో ఉన్నతాధికారుల పేరు ప్రఖ్యాతలు పొందినట్లు వివరించారు. బ్రాంచ్ లోని కార్యకలాపాలతో పాటు, చార్టెడ్ అకౌంట్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్య, ఉద్యోగం వ్యాపార వర్గాలకు పన్ను చెల్లింపు ప్రక్రియపై ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ట్రెజరర్ సీఏ పూజారి సత్యనారాయణ, సెక్రెటరీ సీఏ సుజిత్ మాదారపు, ఐసిఏఐ చైర్మన్ సీఏ రామకృష్ణ మన్నెం, కార్యవర్గ సభ్యులు సిఏ ప్రదీప్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అర్హులైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామకార్యదర్శి మహేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వయం ఉపాధిగా వత్తిలో చేతి పనిముట్లు ను ఉపయోగించే వడ్రంగి, కమ్మరి, కంసాలి, స్వర్ణకార, కుమ్మరి, మేదరి, ఉప్పరి, వెదురుబుట్టలు అల్లేవారు, బొమ్మలు చేసేవారు, రజకులు, నాయీ బ్రాహ్మణ, దర్జీలు, చేపల వలలు తయారు చేసేవారు, పూలు అల్లేవారు, తదితర 18 చేతి వృత్తుల పని చేసేవారికి ఈ పథకం ద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-వేలేరు



ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని మండల కేంద్రంలో ఎస్‌బీఐ మేనేజర్ అక్త రుస్నీసా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థిక ప్రణాళిక, డిజిటల్ పేమెంట్‌లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్‌బీఐ ద్వారా జిల్లాల్లోని వివిధ మండలాలలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రా లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులో అందించే పొదుపు, రుణ, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్, పత్తిపాక ప్రదీప్, ఫీల్డ్‌ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-నడికూడ



తాటిచెట్టుపై నుండి కిందపడి వరంగల్ ఎంజీఎంలో చికిత్సపొం దుతున్న మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు మార్క ఉమేష్‌గౌడ్ (50) గురువారం మృతిచెందాడు. ఇంటికి పెద్దదిక్కు అయినా ఉమేష్ మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా అందించి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

హక్కులతో పాటు బాధ్యతలను స్వీకరించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతి పౌరుడు హక్కులతో పాటు బాధ్యతలను కూడా స్వీకరించాలని తహశీల్దారు చల్ల ప్రసాద్ అన్నారు. మండలంలోని జయగిరి ఆమ్లెట్ విలేజ్ బలరాంతండలో ఎంపీడీఓ అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తహశీల్దారు చల్ల ప్రసాద్ హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్స్ ప్రకారం భారత దేశ పరిపాలనా విధానం కొనసాగుతుందన్నారు. ప్రజాస్వామ్యదేశంలో ప్రజలందరికి సమాన హక్కులు కల్పించబడినవని అన్నారు. హక్కులకు బంగం కలిగినప్పుడు ప్రతి పౌరుడు చట్ట ప్రకారం న్యాయం పొందేందుకు భారత రాజ్యాంగంలో అవకాశం కల్పించబడిందన్నారు. హక్కులను కాలరాస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఎంతో ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో రవిబాబు, ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎస్సై కందాల అశోక్, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దీనజన బాంధవుడు ఫాదర్ విజయ్‌కుమార్ ఇకలేరు

నవతెలంగాణ-కాజీపేట



దీనజన బాంధవుడు ఫాదర్ డాక్టర్ కొమ్మారెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి (68) అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం మధ్యాహ్నం వరంగల్‌లోని మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలొదిలారు. సాయంత్రం ఆయన భౌతిక కాయాన్ని కాజీపేట ఫాతిమానగర్‌లోని బిషప్స్ హౌజ్‌కు తరలించారు.అక్కడ ఫాదర్లు, సిస్టర్లు,బ్రదర్స్, ఆయన అభిమానులు, శిష్యులు పెద్దఎత్తున వచ్చి ఘనంగా నివాళులర్పించారు. విజయ్‌కుమార్ ఆధ్యాత్మిక సేవలే కాకుండా విద్యాసేవలందించారు. ఆయన నాగార్జున యూనివర్సిటీలో బోటనీలో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. విద్యావేత్తగా, ఆధ్యాత్మిక వేత్తగా ఆయన పేరు గడించారు. కరుణాపురంలో క్రీస్తు జ్యోతి మందిరం ఏర్పాటులో ఆయన ముఖ్యభూమిక పోషించారు. దళితజనోద్ధరణకు పాటుపడిన ఫాదర్ విజయ్ కుమార్ ఎస్సీ, బిసి కమిషన్ వరంగల్ డయసీస్ సెక్రటరీగా సేవలందించారు. దళిత కథోలికుల్లో చైతన్యంనింపే ప్రయత్నం చేశారు. సిబిసిఐ రూపొందించిన దళిత పాలసీ అమలుకు కృషి చేశారు. విధేయతే పరమావధిగా ఆయన వరంగల్ డయసీస్‌లో విలువైన సేవలం దించారు. తొలుత డోర్నకల్‌లో వి చారణ గురువుగా పనిచేసిన ఫాదర్ అనంతరం వడ్డేపల్లి, కాజీపేట, సుబేదారి, సెయింట్ పీటర్స్, పాలకుర్తి విచారణల్లో పనిచేశారు. క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, విద్యాజ్యోతి డిగ్రీ, పీజీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. వరంగల్‌లోని మెడికేర్ ఆసుపత్రి డైరెక్టర్‌గా పనిచేశారు. 'విమ్స్' పరిరక్షణలో ఆయన కీలక పాత్ర పో షించారు.

ప్రజా సంబంధాలే కాకుండా, ఉన్నతాధి కారులు, ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు నెరిపారు. వరంగల్ డయ సీస్‌లో ఎలాంటి విధులను అప్పగించినా అత్యంత విధేయతతో విజయవంతంగా పూర్తి చేసేవారని గురువులు వ్యాఖ్యానించారు. గత రెండేళ్లుగా ఆయన అనారోగ్యంతో కేరళలో వైద్యసేవలందుకున్నారు. అనంతరం సిక్ లీవ్‌లో కరుణాపురంలో వున్నారు. తీవ్ర అస్వస్థతకు గురవడంతో గత నెల రోజులుగా మెడికేర్ ఆసుపత్రిలోనే చికిత్స పొందారు. ఫాదర్ విజయ్‌కుమార్ మరణాన్ని ఆయన అభిమానులు, శిష్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఫాదర్ మృతి వరంగల్ డయసీస్‌కు తీరని లోటని అభిమానులు వ్యాఖ్యానించారు.

వరంగల్ డయసీస్‌కు తీరని లోటు :

బిషప్ డాక్టర్ ఉడుమల బాల

ఫాదర్ విజయ్‌కుమార్ మృతి వరంగల్ డయసీస్‌కు తీరని లోటని వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుమల బాల వ్యాఖ్యానించారు. విచారణ గురువుగా, విద్యాసంస్థలకు వన్నెతెచ్చే విధంగా పనిచేశారు. మంచి గురువును కోల్పోయాం. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నా..

స్నేహశీలి విజయ్‌కుమార్ : బిషప్

జయరావు పొలిమేర

ఫాదర్ విజయ్‌కుమార్ మంచి స్నేహశీలి అని విశాఖపట్నం అగ్రపీఠ అపోస్తలిక్ అడ్మినిస్ట్రేటర్, ఏలూరు పీఠాధిపతి డాక్టర్ జయరావు పొలిమేర వ్యాఖ్యానించారు. మంచి స్నేహితుడిని కోల్పోయాను. అత్యంత విధేయతతో ఆధ్యాత్మికంగానే కాకుండా, విద్యాసేవలందించిన మహనీయుడు.

ఆయన మృతి వరంగల్ డయసీస్‌కు తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నా.

నేడు అంత్యక్రియలు

ఫాదర్ డాక్టర్ కె. విజయ్‌కుమార్ భూస్థాపన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు నిర్వహించనున్నట్లు బిషప్ హౌజ్ వర్గాలు తెలిపాయి. తొలుత ఫాతిమానగర్‌లోని ఫాతిమా కెథిడ్రల్ చర్చిలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని బిషప్ డాక్టర్ ఉడుమల బాల నిర్వహిస్తారు. ఇందులో డయసీస్‌కు చెందిన గురువులు, సిస్టర్లు, బ్రదర్స్ పాల్గొంటారు. అనంతరం ఫాతిమా నగర్‌లోని శ్మశాన వాటికలో భూస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారు.

నిరుపేద కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆత్మకూర్

అక్కంపేట రామాలయ నిరుపేద బ్రాహ్మణ పూజారి నల్లాన చక్రవర్తుల శేష చార్యులు తల్లి అనారోగ్యంతో మతి చెందిన విషయం తెలుసుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల పూజారి తల్లి లక్ష్మమ్మ మతి చెందడంతో నిరుపేద బ్రాహ్మణ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఆర్థికంగా చితికిపోయి పది రోజుల కార్యక్రమాలు చేసేందుకు కూడా ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న పూజారి భార్య దీన స్థితిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ పరామర్శలో జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు మాదాసి శ్రీధర్, ముద్దం కష్ణం రాజు, కందికొండ రాజు, మర్రి క్రాంతి, ఉదయ్, ఓదెల రాంబాబు, పెద్దబోయిన రవి, రేగుల రాజేష్, భద్రయ్య, కొమ్ము మల్ల స్వామి, మాదాసి రాంబాబు, మహేందర్ జైపాల్, కమలోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డీయస్సీ ప్రకటన హర్షణీయం

- ఏబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద ప్రమీల నరేష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నిరుద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో మెగా డీఎస్సీ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కి ఏబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద ప్రమీల నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి ఎదురు చూస్తున్నా నిరుద్యోగులకు శుభవార్త చెబుతూ సీఎం రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. దానితో పాటుగా రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై దష్టి పెట్టి వెంటనే వాటి పరిష్కారానికి కషి చేయాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాకపోవడంతో విద్యార్థులు పైచదువులకు పోవాలంటే ఆయా ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల ఫీజులు కట్టాలని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి విద్యార్థులకు నిరుద్యోగ యువతకి అండగా సీఎం రేవంత్ రెడ్డి నిలవాలని కోరారు. ఈ సమావేశంలో ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు మచ్చ పవన్ కళ్యాణ్, నరేందర్ ప్రణయ్, అఖిల్, సుకురా, సూర్య సాయి, కిరణ్, వెంకటేష్ రాజ్ కుమార్, పథ్వి రాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో మేడిగడ్డను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పరకాల

నేటి ఛలో మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శనను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, బీఆర్‌ఎస్ నాయకులకు, ప్రముఖులకు గురువారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు చల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిగడ్డ ప్రాజెక్టును కుట్రలతో ప్రజలను మభ్యపెట్టే రీతిలో వ్యవహరించిన తీరు చాలా దారుణమన్నారు. . ప్రజలకు మేడిగడ్డ ప్రాజెక్టు తీరు వ్యవహారాన్ని నిరూపించేందుకే టిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు ,మంత్రులు, ఎంపీలు టిఆర్‌ఎస్ నాయకులు ,ప్రముఖులు భారీ మొత్తంలో సందర్శించడం జరుగుతుందని అందుకు పరకాల అంబేద్కర్ సెంటర్ మధ్యాహ్నం మేడిగడ్డ ప్రాజెక్టుకు తరలి వెళ్లే నాయకులకు స్వాగతం పలకాలన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తేనే లక్ష్య సాధన సాధ్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఒత్తిడిని అధిగమిస్తేనే లక్ష్య సాధన సాధ్యమని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట టీఎస్‌ఆర్‌ఎస్ బాలికల గురుకుల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షలలో ఒత్తిడిని అధిగమించాలనే అంశంపై మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రహసిత్ విద్యార్థినీలకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఒత్తిడిని ఎలా అధిగమించి పరీక్షలను విజయవంతంగా రాయాలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజకుమారి, తులసి, వినయ్, అరుణ, జ్యోతి, ఎలుకరాజు రేణుక, క్రిష్ణవేణి, కమలకుమారి, శోభా, స్వరణముఖి, స్వేత, విజేత, మెడికల్ స్టాఫ్ లచ్చులు, విజయనిర్మల, సులోచన, నరేష్, కందుకూరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పరిపాలకుడు బన్న అయిలయ్య : కేయూ వీసీ రమేష్

నవతెలంగాణ-హనుమకొండ



అట్టడుగు దళిత శ్రామిక నేపథ్యం నుంచి అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ప్రొఫెసర్ స్థాయికి ఎదిగిన గురువుల సాంగత్యం వల్ల అలవడిన నిరంతరం సాహిత్య అధ్యయనమే తన జీవన శైలిగా మార్చుకొని అటు సాహితీ ప్రపంచానికి ఇటు యూనివర్సిటీ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కు సేవలు, కృషిచేసిన ఆచార్య బన్న అయిలయ్య గొప్ప సాహితీ శిఖరం అని పేర్కొన్నారు. గురువారం ఆర్ట్స్ కాలేజ్ లో ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డా.,చిర్ర రాజు అధ్యక్షతన ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య పదవి విరమణ సభజరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆచార్య బన్న అయిలయ్య తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని విద్యార్థులకు బోధించి ఉద్యమకారులుగా తీర్చిదిద్దారని అన్నారు.

ప్రశ్నించే గొంతుకలు ఉన్నప్పుడు సమాజం బాగుపడుతుందని లేదంటే సమాజం నష్టపోతుం దని యూనివర్సిటీ విద్యార్థులు, ఆచార్యులు విలువలతో కూడిన విమర్శ చేయాలని కోరారు. బన్న అయిలయ్య సాహిత్యం అన్నివర్గాల ప్రజలను చైతన్య పరుస్తుందని యువ కవులు, రచయితలు ఆయనను ఆదర్శంగా తీసుకుని నూతన సమాజ నిర్మాణానికి దోహదపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వక్తలు తదితరులు ఆచార్య బన్న అయిలయ్య ఆర్ట్స్ కళాశాలకు ఏనలేని సేవలు చేశారని ఆచార్య బన్న అయిలయ్య దంపతులను అతిథులు, కవులు, రచయితలు, పరిశోధకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీమతి బన్న విజయ, ఆర్ట్స్‌కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య జి హనుమంతు, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి మల్లారెడ్డి, కేయూ కో-ఆర్డినేటర్ ఆచార్య మల్లికార్జున్ రెడ్డి, డివో వాసుదేవ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ ఫ్యాకల్టీ క్లబ్ వైస్ చైర్మన్ బిక్షపతి, కో-కన్వీనర్ డాక్టర్ కనకయ్య, శ్రీలత, డాక్టర్ సునీత, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తుల స్వేచ్ఛకు అటకం కలిగిస్తే ఉపేక్షించొద్దు

నవతెలంగాణ-గీసుగొండ



తమ స్వేచ్ఛ హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే ఉపేక్షించకుండా వెంటనే పోలీసు వ్యవస్థను సంప్రదించాలని ఎస్సై వెంకన్న ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నాయాబ్ తహశిల్దార్ రవీందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రాజ్యాంగపరంగా కుల మత తేడాలు లేకుండా వారికి ఇచ్చిన హక్కులను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి నూనె వేణుప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన నారాయణ

నవతెలంగాణ-పరకాల



త్వరలో పార్లమెంటరీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఆర్డీవోల బదిలీల ప్రక్రియలో భాగంగా గురువారం పరకాల నూతన ఆర్డీవోగా కె.నారాయణ బాధ్యతలు చేపట్టడంతో స్థానిక తహసీల్దార్ భాస్కర్ రెవెన్యూ డివిజనల్ అధికారి నారాయణకు పూలబొకే అందించి స్వాగతం పలికారు.

పరీక్షల సమయంలో సెల్ ఫోన్లు దూరంగా ఉంచాలి

తల్లిదండ్రులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచన



నవతెలంగాణ-బచ్చన్నపేట

పరీక్షల సమయంలో విద్యార్థులకు తల్లిదండ్రులు సెల్‌ఫోన్లను దూరంగా ఉంచాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వాణి హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు ముఖ్యంగా ఫిబ్రవరి, మార్చి నెలలో పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకుండా చూడాలన్నారు. తాను కూడా విద్యాసంస్థలను నడుపుతున్నానని, ప్రతి విద్యార్థి ఉన్నత విలువలు కాపాడుకోవడానికి తల్లిదండ్రులు పరీక్షల సమయంలో సెల్‌ఫోన్లను దూరం పెట్టాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాస్కర్ సుమలత ఎమ్మెల్యేను సత్కరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి ఆకట్టుకున్నాయి.

ఉద్యోగికి విరమణ సాధారణం



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రతీ ఉద్యోగికి విరమణ సాధారణమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అన్నారు. గురువారం శివుని పల్లి గ్రామస్తులు పంచాయితీ రాజ్ శాఖ లో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పిట్టల నాగ భూషణంను సన్మానించారు. 33యేండ్లు పనిలో నిమగ్నమై దైవంగా భావించి పదవీ విరమణ పొందడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు లకావత్ చిరంజీవి నాయక్, రవీందర్ నాయక్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యూత్ కార్యదర్శి గోరంట్ల యాదగిరి ముదిరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ప్రసాద్, సిబ్బంది రాజేందర్, భాస్కర్, రేవతి, భూపాల్, కవిత, అనిత, పద్మ, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



తెలంగాణ కళావేదిక పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షునిగా అందె ఇమ్మయ్య నియామకం

నవతెలంగాణ కొడకండ్ల

తెలంగాణ కళావేదిక పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షునిగా అందె ఇమ్మయను నియమిస్తూ తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిరణ్‌కుమార్, జవాజ్ ప్రవీణ్ కుమార్ లు ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు. కళావేదికలో చురుగ్గా పాల్గొని అనేక కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఇమ్మయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా కళావేదిక అభివద్ధి కోసం కషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులకు జనగామ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్యకు ఆయన కతజ్ఞతలు తెలిపారు.



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీటీసీ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

చిల్పూరు మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో మండల పరిషత్ నిధులతో నిర్మించే రోడ్డు పనుల్ని గురువారం ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందుల రఘుపతి, గాదె జయపాల్‌రెడ్డి, తోకల వెంకట్‌రెడ్డి, ఎండీ రహీమ్, చింత సాంబయ్య, సుంకరి శ్రీను, నార్లగిరి యాదగిరి, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.



మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన గాడిపెల్లి సతీష్ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు కాగా చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన సందర్భంగా మిత్రుని కుటుంబానికి బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షులు ప్రసన్న సభ్యులు మమతారాణి అక్బర్ సంధ్యారాణి అశోక్ వెంకటరత్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మల్లారెడ్డి

నవతెలంగాణ-లింగాల గణపురం

మండలంలోని బండ్లగుడెం గ్రామంలో గట్టగల యాదమ్మ అనారోగ్యంతో మరణించారు. గురువారం ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సమస్యలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరుతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం

నవతెలంగాణ-రఘునాథపల్లి



శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని రఘునాథపల్లి సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన దూదిమెట్ల నరేష్ అన్నారు. గురువారం సాయంత్రం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్ స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు శాంతి పద్ధతులకు విఘాతం కలిగించే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

నవతెలంగాణ-లింగాలగణపురం

మండల పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా కృషి చేస్తామని ఎస్సై తెలిపారు. గురువారం లింగాల గణపురం మండల నూతన ఎస్సైగా బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ ప్రవీణ్ వరంగల్ కమిషనర్‌రేట్‌కు బదిలీ కాగా నర్సంపేట నుంచి బదిలీపై ఎస్సై చింతల రాజు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల ప్రమాదంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు జరగకుండా పోలీస్ అధికారులకు సహకరించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరం ఉండాలని సూచించారు.



స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓగా డీఎస్ వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా డీఎస్ వెంకన్న గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ పని చేసిన ఆర్డీఓ, వి. రామ్మూర్తి ఏటూరు నాగారం బదిలీపై వెళ్లగా, ఆస్థానంలో ఏటూరు నాగారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (టీడబ్ల్యు) డీఎస్ వెంకన్న ఆర్డీఓగా వచ్చారు. తహాశీల్దార్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

'పదవి కోసం చిల్లర ఆరోపణలు తగవు'

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

శాసన సభ ప్రతిపక్ష నేతగా పదవి కోసం సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే కడియం ఆరోపణలు చేసేది వాస్తవం కాదా అని ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ అన్నారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఎంతో పేరుందని, అలాంటి పార్టీపై రాజకీయ అనుభవజ్ఞుడైన చెప్పుకునే స్థాయి నాయకులు కడియం శ్రీహరి చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమన్నారు. ప్రజా పాలన అందించే సామర్థ్యం కలిగిన నాయకుడని రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం నియమిస్తే కేవలం రాజకీయ దురుద్దేశంతో అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు కడియం ఓటమి భయంతోనే ఎన్నో బురద చల్లే మాటలు, కుట్రలు పన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ గెలిచిన తర్వాత కూడా అనేక ఆరోపణలు చేసినారని అన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే, కడియం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ఎంపీ పోటీలో నిలిచి, గెలిచి చూపించాలన్నారు. సీఎంపై చేసిన వ్యాఖ్యలకు కడియం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ కోల శ్రీనివాస్, యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల మధు, పొన్న శేఖర్, ఏలీయా, మామిండ్ల శ్రీను, జే. శ్రీనివాస్, వెంకటస్వామి, పాషా, తదితరులు పాల్గొన్నారు.



సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

తాగునీటి కొరత రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పంచాయతీ, మున్సిపల్ అధికారులు, నీటిపారుదల ఇంజనీరింగ్, మిషన్ భగీరథ అధికారులతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ అధికారులతో ప్రస్తుత నీటి నిల్వలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....తాగునీటి కొరత రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బోర్ల పనితీరుపై నివేదికలు ఇవ్వాలని, మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామాలలోని తాగునీటి వనరులను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. ప్రయివేటు బావులను గుర్తించాలని, తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అధికారులు నీరు వధా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.నీటి వనరులపై ప్రత్యేక దష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పైపులైన్లు పర్యవేక్షించాలని, లీకేజీలను గుర్తించి నీరు వధాకాకుండా సత్వరమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, సీపీవో సుబ్బారావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.



పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ ఉన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన విస్తతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజం అనేక రుగ్మతులతో సతమతమవుతుందని, 1990 సంవత్సరంలో భారత దేశ వ్యాప్తంగా పోలియో నిర్మూలనకై బహత్తర మైన కార్యక్రమాన్ని చేపట్టారని, ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసు కలిగిన ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయడం వలన 100 శాతం శాశ్విత పోలియో నిర్మూలన అవుతుందని ఆయన అన్నారు. తొర్రూర్ మండల కేంద్రంలోని యూపీఎస్సీ హాస్పిటల్లో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు , అంగన్వాడి టీచర్లు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రతినిధుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు, ఇతర పౌర సమాజం సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ జల్పిత, డాక్టర్ ప్రియాంక, సీనియర్ మెడికల్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మోసపూరిత ప్రకటనల పట్ల జాగ్రత్త వహించాలి

నవతెలంగాణ-గంగారాం / కొత్తగూడెం

మోసపూరిత ప్రకటనల పట్ల, కొనుగోలుచేసే వస్తువుల పట్ల వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలని కొత్తగూడ ఎస్సై దిలీప్, తహసీల్దార్ రమాదేవి సూచించారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులు నష్టపోకుండా ఉండేందుకు, మోసపూరిత వ్యాపారస్తులకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో వినియోగదారుల చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. అయితే ఈ చట్టం గురించి సరైన అవగాహన లేనందున కొందరు వినియోగదారులు ఇప్పటికీ నష్టపోతున్నారని, ప్రజలందరికీ ఈ చట్టం అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువులపై పూర్తి అవగాహన కలిగినప్పుడు, కొనుగోలు చేసిన వస్తువు నిర్దేశించిన ప్రమాణాల్లో ఏమైనా లోపం ఉంటే వారికి ప్రశ్నించే హక్కు ఈ చట్టం ద్వారా ఏర్పడిందని, తద్వారా లబ్ది పొందగలుగుతారని చెప్పారు. నాసిరకం వస్తువుల పట్ల, మోసపూరిత వ్యాపారస్తుల పట్ల వినియోగదారుల ఫోరంను ఆశ్రయించడానికి వెనుకాడవద్దని సూచించారు. ప్రతి వినియోగదారుడు తాను కొనుగోలు చేసే వస్తువుపై తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం మండల అధ్యక్షులు బానోత్ రవీందర్, ఉపాధ్యక్షులు లెంకలపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి యాదగిరి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



డబ్బులు తిరిగి ఇవ్వాలని ప్లకార్డులతో ప్రదర్శన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పెంపకందారులు సబ్సిడీ గొర్రెల కోసం డీడీలు తీశారని, కానీ గొర్రెలు పంపిణీ చేయలేదని వెంటనే డీడీలు తీసి డబ్బులను కాంగ్రెస్ ప్రభుత్వం తిగిరి చెల్లించాలని డిమాండ్ చేస్తూ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపల్లిలో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. డీడీలు తీసిన డబ్బులు చెల్లించకుంటే గ్రామంలో పదెకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువు కట్ట తుమ్మలు, చెరువు శిఖం తుమ్మలు, ఎస్సారెస్పీ కాలువలపై చెట్లను మేపుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచ వెంకన్న, మెండే వెంకన్న, రాజబోయిన యాదగిరి, కంచ వీరయ్య, రాజబోయిన యాకస్వామి, రవి, నరేష్, రాజబోయిన సాయికుమార్ పాల్గొన్నారు.



క్షేత్ర స్థాయిలో వరి పొలాల సందర్శన

జిల్లా వ్యవసాయాధికారి అభిమాన్యు

నవతెలంగాణ-మరిపెడ

మండల పరిధిలోని గాలివారిగూడెం, తానంచర్ల గ్రామాల్లో గురువారం వరిపొలలను జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యు సందర్శించారు. ప్రస్తుతం వరిపొలలో వస్తున్న మొగి పురుగు ఆశిస్తుందని,దాని నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ లీటరు నీటికి 2గ్రాములులు కలిపి పిచకారీ చేసుకోవాలన్నారు. జింకులో లోపాన్ని గమనించినట్లైతే లీటరు నీటికి 2గ్రాముల ,చీలేటేడ్ జింకు కలిపి పిచకారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం మరిపెడ మండలానికి వచ్చిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుకు మరిపెడ వ్యవసాయ శాఖ అధికారి భూక్య వీరాసింగ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పి అన్వేష్ కుమార్, శశి కుమార్,బీటీఎంకే మనోహర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

రాబోయే వేసవి కాలంలో మానుకోట పట్టణ పజలకు తాగునీటి సమస్య లేకుండా మున్సిపల్ అధికారులు, పాలకమండలి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్‌కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు ఘణపురపు అంజయ్య కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ఆదేశాల మేరకు పట్టణంలో అపరిష్కతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏటిగడ్డతండా వాటర్ ట్యాంక్ దగ్గర ఫిల్టర్ బెడ్ ట్యాంకులు పరిశీలించారు. ఎండలు ముదురుతున్నాయని,పట్టణంలోని 36 వార్డులలో తాగునీటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్టాండ్ దగ్గర రోడ్డు వెడల్పులో భాగంగా తీసేసిన స్వామి వివేకానంద, కొమరం భీమ్ విగ్రహాలను పునః ప్రతిష్టాపన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్, జిల్లా నాయకులు కాట భాస్కర్, ఒబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ పింగ్రాల రాందాస్, ఆవుల సతీష్, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ది అసమర్థ పాలన

సీపీఐ కౌన్సిలర్లు నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థ పాలనతో మున్సిపాలిటీకి రావాల్సిన రూ.78కోట్ల రూపాయలు రాకపోవడంతో గురువారం కేటీఆర్ ఆవిష్కరించిన పైలాన్ ఎదుట సీపీఐ కౌన్సిలర్ల, నాయకులు నిరసన ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథిరెడి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు అంతర్గత కుమ్ములాటలు చేపట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, బానోత్ లింగ్యా నాయక్, మాలోత్ రవీందర్, జలగం ప్రవీణ్, మేక వెంకటేష్, ఎర్రోజు పద్మ, ముదుసు రాణి, తండ మాధవిపురం భాగ్యలక్ష్మి, శిధిరాల జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు

యాదగిరి ఆశయాలు కొనసాగించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, స్వాతంత్ర్య సమర యోధుల సంఘం రాష్ట్ర ఉపధ్యక్షులు, కమ్యూనిస్ట్ యోధులు రాపర్తి యాదగిరి ఆశయాలు కొనసాగించాలని పలువురు వక్తలు కోరారు. గురువారం మానుకోటలో రాపర్తి యాదగిరి సంతాపసభ నోపా ఆధ్వర్యంలో అధ్యక్షులు వై.కష్ణప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. నోపా ప్రదాన కార్యదర్శి కోలిపాక మల్లయ్య,ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్, తక్కెళ్లపల్లి, వీరభద్రం, సమ్మెట రాజమౌళి, గద్దె రవి, రంగన్న బుజ్జి, లింగంపల్లి, బిక్షపతి, ప్రముఖ న్యాయవాది సీతారాములు, రామగిరి రామచంద్రయ్య మాట్లాడారు.అనంతరం యాదగిరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా ఎం ప్రశాంత్ పదవ తరగతి విద్యార్థి, డి ఈ ఓ గా జి రేవంత్ పదవ తరగతి విద్యార్థి మరియు 20 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో బి సదాశివ, పి హరి శంకర్, సునీత, శరత్‌బాబు, శ్రీనివాస్, ఎం శ్రీధర్, డి అనిల్‌కుమార్, ఎండీ మహబూబ్ అలీ, యాకలక్ష్మి సంధ్యారాణి, నిర్మల, సులోచన, సంధ్యారాణి, లచ్చయ్య, అరుణ పాల్గొన్నారు.

తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన కన్నబిడ్డలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

కన్న తల్లిదండ్రులను వద్ధాప్యంలో సాదలేక ఇండ్ల నుంచి తరిమేస్తున్న ఈ రోజుల్లో తండ్రి కోసం కన్నబిడ్డలు విగ్రహాన్ని ఏర్పాటు చేసి తన తండ్రిపై ఉన్న ప్రేమను చాటుకున్న ఘటన మండలంలోని చీన్యతండాలో చోటు చేసుకుంది. తండ్రి జాటోత్ చీన్యనాయక్ విగ్రహాన్ని కొడుకులు జాటోత్ దేశ్య, రావోజీ, రాంజీ, హరిచంద్ నాయకులు ఏర్పాటు చేయగా విగ్రహాన్ని బుధవారం మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆవిష్కరించారు. తల్లిదండ్రులకు భోజనం పెట్టని పిల్లలు ఉన్న ఈ రోజుల్లో తండ్రి గుర్తుగా విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. చీన్యనాయక్ సేవా భావం కలిగిన వ్యక్తి అని, మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, గుడం వెంకన్న, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేష్, దార్ల రామ్మూర్తి, చీకటి ప్రవీణ్, మామిడి శోభన్‌బాబు, బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, గుగులోతు నరేందర్, వెంకన్న, బాబురావు పాల్గొన్నారు.

కార్మికులకు రోజు కూలి రూ.600 ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

వ్యవసాయ కూలీలందరికీ రోజు కూలి రూ.600 చెల్లించి ఉపాధి హామీ చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు గురువారం మండలంలోని గొల్లచెల్ల గ్రామ పర్యటనలో భాగంగా శ్రీనివాసరావు మాట్లాడారు. ఎండలు తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున పని ప్రదేశంలో నీడ, నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కాంపాటి సీతమ్మ, చిలుకూరి అరుణ, పెంటిక సుశీల, కోటమ్మ,, కేవీపీఎస్ వెంకటరాములు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

జిల్లా కలెక్టర్‌కు టీడీపీ వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు విగ్రహన్ని మహబూబాబాద్ పట్టణంలోని ముఖ్యకూడలిలో ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ గురువారం టీడీపీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు కే రామచంద్రరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మానుకోటలో ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సుతారపు వెంకట నారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పిట్టల రాము, తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపుకు మరమ్మతులు

నవతెలంగాణ-మరిపెడ

తాగునీటి ఎద్దడి నివారణలో భాగంగా మండలంలోని బాల్ని ధర్మారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉన్న చేతి పంపు గత కొంతకాలంగా నిరుపయోగంగాఉంది, గ్రామస్తుల కోరిక మేరకు చేతిపంపును గ్రామ ప్రత్యేక అధికారి బి శివకుమార్ ఆదేశాల మేరకు గురువారం రిపేరు చేయించినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ మెకానిక్ బిచ్చు నాయక్ ఈ పంపును రిపేరు చేసితాగునీటి ఎద్దడిని తీర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-గూడూరు



గిరిజన ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని గిరిజన సంక్షేమ శాఖ డీడీ మంకిడి ఎర్రయ్య అన్నారు. గురువారం ఊట్ల మట్టవాడ ఆశ్రమ పాఠశాలలో డీడీ ఆకస్మికంగా తనఖీ చేపట్టారు. పదో తరగతి విద్యార్థుల కోసం వందరోజుల ప్రోగ్రాంలో పిల్లల నైపుణ్యం విశ్లేషణలను పరిశీలించారు ఈ సందర్భంగా తర్వాత గదిలో వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు పలు సూచనలు చేసి పాఠశాల డిప్యూటీ వార్డెన్ రికార్డులను పరిశీలించారు.

నవతెలంగాణ ఎఫెక్ట్

ఇసుక డంపును పరిశీలించిన రెవెన్యూ అధికారి

నవతెలంగాణ-గార్ల



జీవంచిపల్లిలో ఇసుక అక్రమ తవ్వకాలు-అనుమతులు లేకుండా ఇసుక డంపు అనే శీర్షికతో బుధవారం నవ తెలంగాణ దినపత్రిక లో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. తహశీల్దారు రవీందర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఆర్ఐ రామకష్ణ గురువారం జీవంచిపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపును పరిశీలించారు. ఇసుక నిల్వ చేసిన చోట సంబంధిత వ్యక్తులెవరూ లేకపోవడంతో పూర్తి విచారణ చేపట్టి ఇసుక డంపుపై చర్యలు తీసుకుంటామని తహశీల్దారు రవీందర్ నవతెలంగాణకు వివరణ ఇచ్చారు.

లాజిస్టిక్ సెంటర్ల సేవలు సద్వినియోగం చేసుకోండి

లాజిస్టిక్ (కార్గో) అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పవన్‌కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ సెంటర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల లాజిస్టిక్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (ఏటీఎం) పవన్‌కుమార్ కోరారు. గురువారం స్థానిక లాజిస్టిక్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం జిల్లాలోని 15 బస్సు డిపోల పరిధిలో 66లాజిస్టిక్ సెంటర్లు ప్రజలకు సర్వీసు అందిస్తున్నాయని తెలిపారు. సత్వర, నాణ్యమైన సేవలకు, వేగంగా, సురక్షితంగా పార్సిల్లు చేరవేయడానికి ప్రజలు ఈ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటీవల తొర్రూర్ సెంటర్‌పై ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో సెంటర్ను తనిఖీ చేసామన్నారు. సెంటర్ నిర్వాహణలో ఎలాంటి అవకతవకలు లేవన్నారు. తప్పుడు సమాచారంతో ఒక వ్యక్తి ఆరోపణ చేశాడని, ఆ ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన అన్నారు. ఆరోపణలు చేసే ముందు నిబంధనలు, వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. వార్త రూపంలో ప్రచురించారని, కానీ ఆ వార్తలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రవణ్ కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బీసీ కుమార్, అవినాష్, పీసీసీ ఏజెంట్లు సిహెచ్ రాజు, రవి పాల్గొన్నారు.



మరిపెడ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (టీఎస్ఆర్టీసీ) అధ్వర్యంలో ఇంటింటికీ కార్గో సేవలు అందుబాటులోకి వచ్చాయని, వీటిని ప్రజలు వినియోగించుకోవాలని వరంగల్ ఖమ్మం రీజియన్ ఏటీఎం పవన్ కుమార్ అన్నారు. మరిపెడ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో సేవలను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోశ్రావణ్ కుమార్, వేలాద్రి, సాయిచంద్, తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా కిండర్‌గార్డెన్ దినోత్సవం

చిన్నారుల ప్రతిభ ప్రశంసనీయం

ఎఫ్సిసి ప్రోవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ అల్ఫొన్సా అబ్రహం

నవతెలంగాణ-మరిపెడ

సెయింట్ అగస్టీన్స్ పాఠశాలలో ఎల్ కె జీ, యూకేజీ చదువుతున్న చిన్నారుల ప్రతిభ ప్రశంసనీయమని విజయవాడ ఎఫ్సిసి ప్రావెన్షియల్ సిస్టర్ ఆల్ఫొన్సా అబ్రహం చిన్నారులను ప్రశంసించారు. మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక సెయింట్ అగస్టీన్స్ పాఠశాలలో బుధవారం రాత్రి కిండర్ గార్డెన్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు వారి హావ భావాలను వ్యక్తపరచు చేసిన నత్య నాటకాలు చూపర్లను విశేషంగా ఆకట్టుకున్నాయి. అల్లూరి సీతారామ రాజు సైనికులు, బతుకమ్మ ఉత్సవాలు తదితర ప్రదర్శనలు విద్యార్థులు ఇచ్చారు. తొలుత అతిథులకు విద్యార్థులు గౌరవ వందనం సమర్పించి జ్యోతి ప్రజ్వలన అనం తరం కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఫ్ సి సి ప్రోవెన్షియల్ సిస్టర్ ఆల్ఫొన్సా అబ్రహం మాట్లాడుతూ... తమ పాఠశాలలో విద్యార్థుల వయసుకు తగిన రీతిలో విద్యను బోధిస్తూ ఆటపాటల తో విద్యార్థుల చదువులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో ఫాదర్ జాకబ్ కరస్పాండెంట్ సిస్టర్ షీనాటో మ్ ప్రిన్సిపల్ సిస్టర్ దీనథ, ప్రిన్సిపల్ సిస్టర్ దీన థామస్ ఎల్కేజీ విభాగపు ప్రిన్సిపాల్ సిస్టర్ ట్విన్సి, వైస్ ప్రిన్సిపాల్ ఫ్రాన్సి సిస్టర్లు జోశ్విన్ జ్యోతిస్ ఆగ్నస్ స్టాఫ్ సెక్రటరీలు రాణి, ప్రసాదరావు, విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 90శాతం రాయితీ

మున్సిపల్ కమిషనర్ పిశాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను బకాయిదారులు అస్తి పన్ను బకాయిపై విధించే వడ్డీపై ప్రభుత్వం 90శాతం రాయితీ ప్రకటించిందని పన్ను చెల్లించే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లింపునకు మరో నెల రోజులు గడువు ఉన్నందున ఈ నేపథ్యంలో ప్రజలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ వడ్డీ రాయితీ అమలవుతుందని పేర్కొన్నారు. పాత బకాయిలపై కేవలం 10 శాతం వడ్డీ ఒకేసారి చెల్లించేలా వన్ టైం స్కీం తీసుకొచ్చినట్లు తెలిపారు. 2023 మార్చినాటికి ఆస్తి పన్ను, వడ్డీ, జరిమానాలు చెల్లించిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని, వారు చెల్లించిన 90 శాతం వడ్డీ మొత్తాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులో రాయితీ కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. బకాయి దారులు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివద్ధికి సహకరించాలని కోరారు. సకాలంలో పన్నులు చెల్లించని వారిపై మునిసిపల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

టెన్త్ ఫలితాల్లో మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలి

- రిటైర్డ్ తహసీల్దార్ ఒద్దిరాజు సుభాష్ చందర్

నవతెలంగాణ- ఇనుగుర్తి

ప్రస్తుతం ఉన్నత స్థానంలో వారంతా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారేనని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఒద్దిరాజు సుభాష్ చందర్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం ఒద్దిరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న బాల బాలికలకు ఉచిత వైద్య శిబిరం, వాటర్ బాటిల్ల పంపిణీ, పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసును ఏర్పాటు చేశారు. ఇనుగుర్తి గ్రామానికి చెందిన తెలుగు దినపత్రిక స్థాపించిన ఒద్దిరాజు సీతారామచంద్రరావు,ఒద్దిరాజు రాఘవ రంగారావు వంశస్తులు ఒద్ది రాజు సుభాష్‌చందర్, ప్రధానోపాధ్యాయురాలు జే.రూపారాణి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదవాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రతి ఒక్కరూ పాఠశాలకు హాజరు కావాలన్నారు.అనంతరం ఒద్దిరాజు సోదరులను ఉపాధ్యాయ బృందం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రచయితి రంగరాజు పద్మజ , ఒద్దిరాజు దిశ, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపీటీసీ పింగిలి రజిత, పిహెచ్సి డాక్టర్. సురేష్, మోటివేషనల్ స్పీకర్ దామోదర్ రావు, ఒద్దిరాజు మన్మథరావు, బొబ్బిలి మహేందర్ రెడ్డి, రిటైర్డ్ తెలుగు పండితులు పంజాల సోమనరసయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్ పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్ఎఫ్ఐ ముందంజ

ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యార్థులు చదువుతో పాటు పోరాటాలలో కూడా ముందుండాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ పిలుపునిచ్చారు. గురువారం జామండ్ల పల్లి పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వ హించారు.. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ముంటుందని అన్నారు. నిత్యవసర ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్,వినిత్,నవీన్,ప్రణయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

ఉపాధ్యాయ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

నవతెలంగాణ-పెద్దవంగర





ప్రభుత్వ పాఠశాలలను నిలబెడుదామని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు సమీపంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో గుగులోత్ రాము అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 27వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వాటిలో 21లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. వీటిని అభివద్ధి చేస్తే మరో 20 లక్షల మంది విద్యార్థులకు చదువు చెప్పవచ్చన్నారు. ప్రతి తరగతికి గది, ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు, సర్వీస్ పర్సన్, తరగతుల నిర్వహణకు ఇద్దరు టీచర్లు ఉండాలన్నారు. అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఏం చేస్తే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపుతారో అధ్యయనం చేసి విద్యాశాఖకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని సమభావన సంఘాల మహిళలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు ఎందుకు పంపించడం లేదని డీఆర్‌డీఏ అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడి నుంచి సీఎం వరకు ప్రతీ ఒక్కరూ తమ వంతుగా కషి చేయాలని కోరారు. ఉపాధ్యాయ ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన బదిలీలు పదోన్నతులు ప్రక్రియను వెంటనే కొనసాగించాలన్నారు. పెండింగ్ లో ఉన్న డీఏ లను విడుదల చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు 1, 2 తేదీల్లోనే జీతాలు చెల్లించాలని కోరారు. కేజీబీవీ, సమగ్రశిక్షలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సీఆర్పీ లకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, కేజీబీవీ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కషి చేయాలని కోరుతూ ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు బుధారపు శ్రీనివాస్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకష్ణ ఎంపీడీవో వేణుమాధవ్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకన్న టీపీటీఎఫ జిల్లా ఉపాధ్యక్షుడు సోమవారం ఐలయ్య మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, టీపీయూఎస్ మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభాకర్, అజయ్, చింతల సురేష్, రమేష్, మురళి, సత్యనారాయణ, కేజీబీవీ ఎస్ఓ గంగారపు స్రవంతి, సీఆర్పీ లు వేముల సంతోష్, రంగన్న, 317 జీవో బాధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొర్రూరులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి

తెలంగాణ రాష్టంలో పెండింగ్‌లో ఉన్న 7వేల200 కోట్ల పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌ను వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని కోరారు. గురువారం తొర్రూరు పర్యటనకు వచ్చిన నర్సిరెడ్డికి ఎస్ఎఫ్ఐ తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తొర్రూర్ మండలంలో ఉన్న సంక్షేమ హస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డివిజన్ కేంద్రంలో ఐటీఐ కాలేజిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు అమీర్, నాయకులు మహేష్, నవీన్, వినయ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేయాలని...

2005 సంవత్సరం నుండి కాంట్రాక్టు ఉద్యోగులగా కేజీబీవీ పాఠశాలలో పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని ఉపాధ్యాయుల బందం ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సబిత మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులందరూ వెట్టిచాకిరి చేస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం వెలువడినప్పటికీ తమకు అవకాశం లభించడం లేదని అన్నారు.తమ న్యాయమైన డిమాండ్లన్నీ పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కెసిఆర్ ఆఫీసర్ శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో...

తొర్రూరు కేంద్రంగా పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేయాలని స్థానిక జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ కోరారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్‌లోని అమ్మపురం, దంతాలపల్లి, నరసింహులపేట మండలాల్లో వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పర్యటించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ సలార్ సాహెబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో కలిసి జెడ్పీటీసీ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈఓ గుగులోతు రాము, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకష్ణ, మండల నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన చేపట్టాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ధరణి కింద స్వీకరించిన పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అధికారుల ఆదేశించారు. గురువారం సమీకత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం పై అదనపు కలెక్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సర్వే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు బందంగా ఏర్పడి ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం చేపట్టాలని క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నివేదికలు అందజేయాలన్నారు. సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ స్వయంగా పరిశీలన చేయాలని తాసిల్దార్ తుది నివేదిక ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించే బందంలో తాసిల్దార్ సర్వేయర్ పంచాయతీ సెక్రెటరీ ఆర్ఐ తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లాలో కేసముద్రం గూడూరు మహబూబాబాద్ నెల్లికుదురు తదితర మండలాలలో ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. అధికారులు సమగ్ర నివేదికకు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు.ఈ సమావేశంలో డీఆర్డిఏ పీడీ పురుషోత్తం ఏడి సర్వేయర్ నరసింహమూర్తి తహసీల్దారులు డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్

నవతెలంగాణ-మహబూబాబాద్



రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు పోలీస్ అధికారులు సిబ్బంది, సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్ అన్నారు. జిల్లా పోలీసు నేర సమీక్షలో భాగంగా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం పోలీస్ అధికారులతో నెలవారి నేరసమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో (అండర్ ఇన్వెస్టిగేషన్) ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, నేరస్తులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచనలు చేశారు. మిస్సింగ్ కేసులలో ప్రత్యేక దష్టిసారించాలన్నారు. ప్రతి కేసులో ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. వచ్చే నెల 9న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో వీలైనన్నీ ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు.ఎస్‌హెచ్‌ఓలు తమ, తమ ఏరియాలో సీసీ కామెరాలు ఏర్పాటు చేసేలా ఆయా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్‌ను దష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు, సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలని, ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఎన్నికల కమిషన్ ఆధీనంలో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సిబ్బంది ఎవరు విధినిర్వాహణలో అలసత్వం వహించొద్దని,పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళిని తెలుసుకొని ఉండాలన్నారు. గత ఎన్నికలలో జరిగిన లోపాలను అధిగమించి, పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించుకునేలా కషి చేయాలన్నారు. స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్, ఇతర జిల్లాలతో సరిహద్దు చెక్ పోస్టలతో పాటు ఎస్.హెచ్.ఓ లు తమ తమ ఏరియాలలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ఎలాంటి అక్రమ రవాణాకు తావులేకుండా చూడాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు.ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, తొర్రుర్ డీఎస్పీ సురేష్, పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటు పడాలి


జిల్లా విద్యాశాఖాధికారి పి. రామారావు

నవతెలంగాణ-మహబూబాబాద్



దేశంలో బాలికా విద్యకు బాటలు పరిచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యాభివద్ధికి అందరూ కషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి. రామారావు అన్నారు. టీపీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించనున్న సావిత్రి బాయి పూలే విగ్రహావిష్కరణ-మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విద్యా శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్య కోసమే కాకుండా ఆనాడు సమాజంలో నెలకొని ఉన్న సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని గుర్తు చేశారు.టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత మాట్లాడుతూ ఈ దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రి బాయి పూలే అందరికీ ఆదర్శమని అన్నారు. మహిళా విద్య కోసమే కాకుండా మహిళా సమానత్వాన్ని ఆనాడే చాటి చెప్పిన దార్శనికులు అని, అంతటి సాధికారత కోసం నేటికీ పోరాడాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, బలాస్టి రమేష్, పాల్గొన్నారు.

తొర్రూరు : సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యాభివద్ధికి అందరూ కషి చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత అన్నారు. 10 న నిర్వహించనున్న సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ- మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను గురువారం తొర్రూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాలు జల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ పి. వినోద్‌రెడ్డి,తొరూర్ మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, దంతాలపల్లి మండల అధ్యక్షులు తాళ్లూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పగిడ్డిరాజు తిరుగువారం జాతర

నవతెలంగాణ-గంగారం

మేడారంలో కుంకుమ భరిణి రూపంలో సమ్మక్క తల్లి దర్శనమిస్తే, పూనుగొండ్లలో వెదురు చెట్టు రూపంలో సమక్క భర్త పగిడిద్దరాజు దర్శనమిచ్చాడు. వెదురు చెట్టును పగిడిద్దరాజుగా భావించి పూజించడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆదివాసీ సంప్రదాయ నత్యాలు. శివసత్తుల పూనకాలు. డోలు వాయిద్యాల మధ్య పూజారులు పగిడిద్దరాజు వనాన్ని పగిడిద్దరాజు ఆలయానికి తీసుకొచ్చారు. మహబూబబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల గ్రామంలో పగిడ్డిరాజు తిరుగురువారం జాతర వైభవంగా జరిగింది. మేడారం మహాజాతర అనంతరం పూనుగొండ్లలో పగిడిద్ద రాజు తిరుగువారం జాతరను మూడ్రోజుల పాటు పూజారులు పెన్క వంశీయులు నిర్వహిస్తారు. పగిడిద్దరాజు ప్రతిరూపంగా భావించే వెదురును తీసుకొస్తున్న సమయంలో భక్తులు పొర్లుదండాలతో.. నీళ్లు పోస్తూ స్వాగతం పలికారు. పగిద్దరాజును దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన అనంతరం దేవాలయంలో శాంతి పూజలు చేశారు. పగిడిద్దరాజు, సమ్మక్కలకు నాగవెల్లి జరిపారు.వేర్వేరుగా తీసుకొచ్చిన సమ్మక్క, పగిడిద్దరాజుల పసుపు, కుంకుమలను కలిపి గద్దెలపై ఆడపడుచులు ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమాన్నే నాగవెల్లిగా పిలుస్తారు. పడగ రూపంలో ఉన్న పగిడిద్దరాజును గ్రామంలో ఊరేగించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు బుచ్చిరాములు, సురేందర్, రాజేశ్వర్, పురుషోత్తం, వెంకన్న ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.ా

శైలజ మృతిపై కేసు నమోదు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట గ్రామంలో వ్యవసాయ బావిలో పడి కేశగాని శైలజ మృతి చెందింది. ఆమె తల్లి రేణుక ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కేశగాని రేణుకకు ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె శైలజ పిల్లలు కలగడంలేదనే మనస్థాపంతో ఇంటి వెనుకాల ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

అధికారులతో స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి సమీక్ష



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నవాబ్, ఏలేటి రామయ్యపల్లి గ్రామాల్లోని నర్సరీలు, వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మించుకున్న వారికి బిల్లు చెల్లింపులపై, తాగునీటి సరఫరాపై గురువారం మండల అధికారులతో స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల పరిధి గ్రామాల్లో మంచినీటి సరఫరా పరిస్థితిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో సమీక్షించారు. అనంతరం మండల కార్యాలయంలో పంచా యతీ కార్యదర్శులతో 2022-23కు సంబంధించి పంచాయతీ అభివద్ధి సూచికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించి వచ్చే నెల 3 వరకు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనిల్‌కుమార్, ఎంపీఓ రామకష్ణ, ఏపీఓ హలీం, టీఏలు సుధాకర్, స్వామి, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, సుచరిత, దేవేందర్, ఎఫ్ఏలు, మేట్లు, వాచర్లు, తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతం

- జిల్లా నోడల్ అధికారి దేవరాజన్
- పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలో రెండవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్ జిల్లా నోడల్ అధికారి కే దేవరాజన్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 8 పరీక్ష కేంద్రాలలో 1657 మంది విద్యార్థులు హాజరుకానుండగా 1619 మంది హాజరయ్యారు. 38మంది విద్యార్థులు గైరాజరైనట్లు తెలిపారు. ఎక్కడ మాల్-ప్రాక్టీస్ నమోదు కాలేదన్నారు. జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్సియల్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జనియర్ కళాశాల, పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌళిక వసతులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. మాములు చేతి గడియారాలు కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని, ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పరీక్ష నిర్వాహకులకు సూచించారు.

సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- మంత్రి దనసరి సీతక్క



నవతెలంగాణ - ములుగు

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనకు కృషి చేయాలని, అప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందనిరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పాల్గొని మాట్లాడారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. జిల్లాలో సేవాలాల్ మహరాజ్ భవన నిర్మాణం కోసం గతంలో కేటాయించిన స్థల పరిశీలన చేసి 15 రోజులలో శంకుస్థాపన చేస్తామన్నారు. మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారా జాతి అభివృద్ధికి, వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. సేవాలాల్ మహరాజ్ చెప్పిన విధంగా సంస్కృతీసాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు.

మాజీ ఎంపి సీతారం నాయక్ మాట్లాడుతూ.. చదువుతోనే అభివృద్ధి సాధ్య మవుతుందని అన్నారు. జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివద్ధికి చొరవ తీసుకోవాలని అన్నారు. మాజీ గ్రంధాలయ చేర్మెన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ, బంజారాలు ఏకతాటిపై బంజారా సంస్కతిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ పోషం, డీఎస్పీ రవీందర్, బంజారా ముఖ్య స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి

- ఆలయ నిర్మాణానికి భూమి కేటాయిస్తాం..
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ భూపాలపల్లి

బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయాలను కొనసాగించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్‌హాల్ లో సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజర య్యారు. కార్యక్రమంలో ముందుగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ నాటి బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో గిరిజన, బడుగు ,బలహీన, వర్గాల హక్కులను కాలరాస్తూ వారిపై అత్యాచారాలు, అణిచివేతకు వ్యతిరేకంగా గిరిజనులందరినీ ఏకం చేసి తిరగబడిన ఘనత సేవాలాల్ కి దక్కుతుందన్నారు. అటువంటి ఉన్నత వ్యక్తి ఇన్ని రోజులు రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడం శోచనీయం అని పేర్కొన్నారు.కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని గుర్తించి అధికారికంగా ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని,అలాంటి మహనీయుడి కోసం సేవాలాల్ మహారాజ్ దేవాలయానికి నిర్మాణానికి, గిరిజనుల సమావేశ మందిరానికి, కావలసిన భూమి ఆలయానికి నిర్మాణానికి కావలసిన నిధులు కలెక్టర్‌తో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే 286వ జయంతి వరకు గుడి నిర్మాణం పూర్తి చేసుకొని జయంతి వేడుకలు చేసుకునే విధంగా కార్యచరణ కొనసాగిస్తామని, దానికి తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, గిరిజన సంఘాల అధ్యక్షులు సురేష్ నాయక్ ,సంతోష్ నాయక్, తిరుపతి, భాస్కర్, కొమురయ్య, శారద, మాలతి తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

మార్చి 1 నుండి 9 తేదీ వరకు ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం ధరణి, మ్యూటేషన్, భూముల ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారంపై కలెక్టరేట్‌లో తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. మ్యూటేషన్ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులు క్షేత్రసా యిలో విచారణ చేయాలని ఆదేశించారు. ఏ కారణం చేత దరఖాస్తు తిరస్కరిస్తున్నామో వివరాలను దరఖాస్తు దారునికి తెలియచేయాలని తెలిపారు. విచారణ ప్రక్రియలో అభ్యంతరాలు తెలిపిన వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. మ్యూటేషన్ చేయుటలో మర ణించిన వ్యక్తి మరణ ధ్రువీకరణ, కుటుంబ సభ్యుల వాంగ్మూలం తీసుకోవాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో విచారణకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. విచారణ జరిపిన అధికారుల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఏదేని అభ్యంతరాలు వస్తే తన దృష్టికి తేవాలని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ధరణి దరఖాస్తులు మార్చి 9 నాటికి పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

'స్వచ్ఛమైన సురక్షిత తాగునీరు అందించాలి'



నవతెలంగాణ-గణపురం

నీటి శుద్ధీకరణలో నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలం లోని గాంధీ నగర్‌లో నిర్మించిన వాటర్ గ్రిడ్ పంపు హౌస్‌ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. పంప్ హౌస్ లోని నీటి సామర్థ్యత, పంపింగ్, నీటి శుద్ధీకరణ ప్రక్రియ, నీటి ప్రమాణాలను పరీక్షించి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. తాగునీరు ప్రమాణాలను మైలారం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీటిని గ్రిడ్ లో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ తో నీటి నాణ్యత పరీక్ష చేయించారు. నీటి సరఫరా, తాగునీరు వినియోగం పై కలెక్టర్ స్వయంగా వెళ్లి కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మణిక్యరావు, ఈఈ నిర్మల, గ్రిడ్ ఇంజినీరింగ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శులు నవీన్, రాకేష్ పాల్గొన్నారు.

'10' పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎపుడు విధుల నిర్వహణలో ఎంతో బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధించి సమస్యలను నివృత్తి చేసి పరీక్షలంటే బయపడొద్దని, బాగా వ్రాయాలని విద్యార్థిలకు మనో ధైర్యాన్ని నింపారు. వివరాలలోకి వెళితే గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ మౌలిక సౌకర్యాలను పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి విద్యార్థినిలకు భౌతిక శాస్త్రం, గణితం, ఇంగ్లీషు సబ్జెక్టులలో పాఠాలను బోధించారు. ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి విద్యార్థుల మేధోశక్తిని పరిశీలించారు. త్వరలో జరుగనున్న 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టులల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షల సమయంలో ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యమని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఎస్పీకి వైస్ ఎంపీపీ సన్మానం

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సంపత్‌రావును గురువారం గణపురం వైస్ ఎంపీపీ విడిదిలేని అశోక్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి చోటేమియా కలిసి శాలువాలతో సన్మానించారు.



మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

పట్టణ ప్రజల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక కషి చేస్తుం దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి లో రూ.40లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు శంకుస్థాపన చేశారు. భూ పాలపల్లి మున్సిపాలిటీలోని సెగ్గంపల్లి లోని రామాలయం వద్ద నూతనంగా నిర్మించిన కాంపౌండ్ వాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రె స్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీ లను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రతి వార్డులో మౌలిక వసతులను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అట్లాగే శంకుస్థాపన చేసిన సైడ్ డ్రైనేజ్ పనులను త్వరితగతిన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గుద్తేదారు, అధికారులను ఆదేశిం చారు. పట్టణ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా అభివద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన భూపాలపల్లి మున్సి పల్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాను ఏర్పాటు చేసిన బడ్జెట్ సమా వేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, శిరూప అనిల్, నాయకులు చల్లూరి సమ్మయ్య, సాంబమూర్తి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



మార్చి 6 నుంచి 9 వరకు బాల కుమారస్వామి జాతర

- మంత్రి సీతక్కకు పూజారుల ఆహ్వానం

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం ఆదివాసులు జరుపుకునే జాతరలో బాల కుమారస్వామి జాతర అత్యంత ప్రాధాన్యమైంది. ఈ జాతరను మార్చి 6 నుండి 9 వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే గురువారం బాల కుమారస్వామి జాతరకు హాజరు కావాలని కోరుతూ మంత్రి సీతక్కను పూజారుల సంఘం సభ్యులు కొట్టం సారయ్య, కొట్టం రాజు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. స్థానికుడైన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ఆధ్వర్యంలో పూజారుల సంఘం సభ్యులు మంత్రి సీతక్కని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వాపూర్ నుండి జగ్గన్నగూడెం అంకన్న గూడెం వరకు రోడ్డు మరమ్మతులు చేయించాలని అన్నారు. బాలా కుమారస్వామి గుడికి అలంకరణ, మరమ్మత్తులు చేసేందుకు సహకరిం చాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేసినట్టు పూజారులు తెలిపారు.

ఇందిరానగర్ జెడ్పీహెచ్ఎస్‌లో స్వయం పరిపాలన...



నవతెలంగాణ- తాడ్వాయి

మండల కేంద్రంలోని ఇందిరానగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులను సన్మానించి ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రేగ కేశవరావు మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ దకృథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ హెచ్ఎం రేగా కేశవరావు, ఉపాధ్యాయులు బాబురావు, పాపారావు చంద్ర రెడ్డి రవీందర్ రజిత రేణుక వెంకటలక్ష్మి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ హై స్కూల్‌లో స్వయం పరిపాలన...



నవతెలంగాణ-చిట్యాల


మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్‌లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ... విద్యార్థులు ఉపాధ్యాయులై ఒకరోజు పాటలు బోధించి ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని తెలుసుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇష్టంతో చదివి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు.

భారీ కేడ్‌లను ఢీకొన్న బైక్.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని పోలిస్‌స్టేషన్ ఎదుట రోడ్డుకు ఇరువైపులా పోలీసులు ఏర్పాటు చేసిన బారీకేడ్లను బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివారాల్లోకెళ్తే... మండలంలోని షాపెల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి వెంకటేశ్వర్లు(52) భార్య జ్యోతి, పిల్లలతో కలిసి మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద భారత్‌మెస్ హోటల్ పెట్టుకొని జీవిస్తున్నాడు. తన స్కూటీపై కూరగాయలు తెచ్చేందుకు బయటకు వెళ్తుండగా బైక్ అదుపు తప్పి స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట బారీ కేడ్లను ఢీకొట్టాడు. వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ సిబ్బందితో కలిసి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

మార్చి 7నుంచి 9 వరకు మహాశివరాత్రిఉత్సవాలు



నవతెంగాణ-మహాదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మార్చి 7 నుండి 9వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా గురువారం కాళేశ్వరం దేవస్థానం సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మారుతి, ఎంపీపీ రాణి బాయ్ జెడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీటీసీ మమత నాగరాజు, ఆలయ ధర్మకర్తలు కామిడీ రామ్ రెడ్డి, అడప సమ్మయ్య, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ శ్యాంసుందర్ దేవుడా, కుంభం పద్మ, బండి రాజయ్య, కలికోట దేవేందర్, మహదేవపూర్ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు భూపాలపల్లి జిల్లా లోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం ?



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చెప్యాల రామారావుకు మరోసారి పదవీ గండం ఎదురుకానున్నట్లుగా తెలుస్తోంది. పాలకవర్గం సభ్యులు అవిశ్వాసం దిశగా రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పాలకవర్గంలోని కొంతమంది డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టేందుకు ప్రత్యేక ప్రణాళికల తయారు చేసుకొని గురువారం అవిశ్వాస తీర్మాన పత్రాన్ని భూపాలపల్లి డీఎస్ఓ శైలజకు అందజేశారు. అలాగే కొందరు బీఆర్ఎస్ డైరెక్టర్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్ లో కలుసుకొని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్టు తెలుస్తోంది.

ఫిబ్రవరి 15-2020న పీఏసీఎస్ ఎన్నికలు జరుగగా 13మంది డైరెక్టర్లు ఎన్నికయ్యారు. మల్లారం నుంచి రామారావు పోటీ చేసి గెలుపొందారు. బీఆర్ఎస్ పార్టీతో గెలిచిన డైరెక్టర్లు ఎక్కువగా ఉండడంతో అప్పుడు బీఆర్ఎస్‌లో కొనసాగిన రామారావు పదవిని సొంతం చేసుకున్నారు. అనంతరం జరిగిన పరిణామాలు, పలు ఆరోపణలతో రామారావు చైర్మన్ పదవి నుంచి నెలల పాటు సస్పెన్షన్ అయ్యారు. అనంతరం కోర్టును ఆశ్రయించి ఇటీవల చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన కొద్దీ రోజుల్లోనే అవిశ్వాసంతో మళ్లీ చైర్మన్ పదవికి గండం మొదలైంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎలాగైనా పీఏసీఎస్ పీఠాన్ని కాంగ్రెస్ నాయకులు తమ ఖాతాలో వేసుకోవడానికి పలుమార్లు బీఆర్ఎస్ డైరెక్టర్ల మద్దతుతో రహస్యంగా భేటి అయ్యి కాంగ్రెస్ డైరెక్టర్లకు మద్దతు ఇచ్చేలా ఒకతాటిపైకి తీసికొచ్చినట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో డైరెక్టర్ల మద్దతు సాధించిన కాంగ్రెస్ నాయకులు అవిశ్వాస ప్రక్రియకు ఉన్నట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ మద్దతు డైరెక్టర్లు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లుగా తెలుస్తోంది. పీఏసీఎస్ చైర్మన్ పదవీకాలం మరో ఏడాది ఉండగా కాంగ్రెస్‌కు చెందిన డైరెక్టర్లలో చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోననే ఉత్కంఠ నెలకొంది.

నేడు ఛలో మేడిగడ్డ...

- ఏర్పాట్లను జెడ్పీ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే పరిశీలన



నవతెలంగాణ-మహాదేవపూర్

కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి ప్రజలకు వాస్తవాలను వివరించడానికి నేడు(శుక్రవారం) చలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, డీసీసీబీ చైర్మన్లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో తెలంగాణ భవన్ నుండి కాళేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగం అయిన మేడిగడ్డ కు బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల పర్యటన ఏర్పాట్లను గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పర్యవేక్షించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాలమల్లు, గెల్లు శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి, జక్కు రాకేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ పర్యటనను విజయవంతం చేయండి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు



నవతెంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిగడ్డ బ్యారేజి సందర్శనకు నేడు(శుక్రవారం) వస్తున్న నేపథ్యంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. మేడిగడ్డలోని వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్ర నాయకత్వం కదిలి రావటాన్ని ఆయన స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను, అక్కడ ఉన్న వాస్త వాలను ప్రజలకు తెలియజే యడానికి పార్టీ నాయకత్వం వస్తుందని తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు మేడిగడ్డకు చేరుకొని సాయంత్రం 4గంటలకు అన్నారం ప్రాజెక్టుకు రాష్ట్ర నాయకత్వం చేరుకుంటుందని తెలిపారు. బీఆర్ఎస్ ర్టీ మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | మార్చి 01, 2024 | www.navatelangana.com

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అల్లకొండ కుమార్

నవతెలంగాణ-చిట్యాల



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు జిల్లా యూత్ అధ్యక్షులు బండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మండల కేంద్రానికి చెందిన అల్లకొండకుమార్‌ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుటలో ముందుండాలని పేర్కొన్నారు. అనంతరం అల్లకొండ కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కషి చేస్తానని అన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే, రాష్ట్ర జిల్లా మండల నాయకత్వానికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, చిట్యాల టౌన్ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, యూత్ నాయకులు గోల్కొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

'పల్స్ పోలియో విజయవంతం చేయాలి'

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ఈ నెల 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని అనుబంధ శాఖల సమన్వయంతో కలిసి పనిచేసి విజయవంతం చేయాలని ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి సూచించారు. గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కలపై ఆశ వర్కర్లకు, అంగన్ వాడి టీచర్లకు, వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 3341 మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. ఇందుకు మండలంలో 28 బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. రెండవ రోజు, మూడవరోజు ఇంటింటికి తిరిగి ఎవరైనా పోలుచుక్కలు వేసుకొని పిల్లలకి వేయాలన్నారు.పల్స్ పోలియో కు వైద్య సిబ్బందికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మార్పీఎస్ డివిజన్ స్థాయి సమావేశం

మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్ మాదిగ

నవతెలంగాణ-మల్హర్‌రావు

నేడు(శుక్రవారం) మహదేవపూర్ మండల కేంద్రంలో మంథని డివిజన్ స్థాయి ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని కాటారం సబ్ డివిజన్ ఐదు మండలాల్లోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశారపు నరేష్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ పెద్ద పెల్లి పార్లమెంట్ ఇన్చార్జి కల్వల శరత్ కుమార్ మాదిగ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బట్టు విజయ్ హాజరుకానున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, కాటారం మండల అధ్యక్షులు మంథని చిరంజీవి మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంథని సమ్మయ్య మాదిగ, ఎంఎస్పీ మహాదేవపూర్ మండల ఇన్చార్జి తూడిచెర్ల దుర్గయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల యూత్ నాయకులు ఇందారపు సిద్ధు మాదిగ, నల్లబుగ్గ ధర్మయ్య మాదిగ, చిట్యాల సమ్మయ్య మాదిగ పాల్గొన్నారు.

'కస్తూర్బా'లో పనిచేయని సీసీ కెమెరాలు

పట్టించుకోని ప్రిన్సిపాల్...!

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గత ఐదు సంవత్సరాలుగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఊరి చివరలో కస్తూర్బా హాస్టల్ ఉండగా ప్రస్తుతం ఇంటర్మీడియట్ కూడా నడుస్తోంది. 17 మంది వరకు మహిళా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. సీసీ కెమెరాల మరమ్మతులో ప్రిన్సిపాల్ లావణ్య పట్టించుకోవట్లేదనే ఆరోపణలొస్తున్నాయి. గతంలో కలెక్టర్ తనిఖీ చేసేందుకు రాగా ఆయనకు సీసీ కెమెరాల విషయం విన్నవించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా మరమ్మతులు చేయక పోవడం గమనార్హం. వాటి మరమ్మతుకు దాదాపు రూ.60వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. గ్రామ శివారులో కస్తూర్బా పాఠశాల ఉండటంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పాఠశాల ఆనుకొని గ్రామస్తులు ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు కూడా గ్రామ శివారులో చేయడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సీసీ కెమెరాలు మరమ్మతులు చేపించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకుంటున్నారు.



బిల్డింగ్ రంగ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె వెంకటేష్

నవతెలంగాణ-భూపాలపల్లి



బిల్డింగ్ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కుడుదల వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏఓ మహేష్ బాబుకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం పన్నులు, జీఎస్టీల పేరిట ప్రజలపై భారాలు మోపుతూ, కార్పొరేట్ శక్తులకు సబ్సిడీలు ఇస్తున్నారని మండిపడ్డారు. 60 ఏళ్ల పైబడిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.6000 పెన్షన్ ఇవ్వాలని, కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులను రాష్ట్ర స్థాయి సంక్షేమ బోర్డులో సభ్యులుగా నియమించాలని కోరారు. పెండింగ్ పెన్షన్లు ఇతర బెనిఫిట్స్, బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. పాండిచ్చేరి ప్రభుత్వం ఇస్తున్న తరహాలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా రూ.3000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మికుడికి కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించాలని, సహజ మరణానికి ఐదు లక్షల చెల్లించాలని, తదితర డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జయశంకర్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, రాజీవ్ గాంధీ సెంటర్ అడ్డాల వద్ద షెల్టర్లు నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. అర్హులైన భవననిర్మాణ రంగ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. జిల్లా కేంద్రంలో లేబర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు చిలకాని రాజయ్య, భీముని లక్ష్మీ సమ్మయ్య ,కోడపాక లచ్చయ్య కోడిపాక సదయ్య, జాడి స్వామి, పుల్యాల దేవేందర్, జాడి పోచం దుర్గం బానే, దొంతుల పాపయ్య, కుమ్మరి పోశం, జూకంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. మండలంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల కన్నూరి రమమ్మ అనారోగ్యంతో మతి చెందగా తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 25 కిలోల సన్నబియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఇన్చార్జి అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, చిట్యాల లచ్చయ్య, చంద్రగిరి అశోక్, మంతెన వెంకయ్య, చిర్ర ఎల్లారి, కంబాల శంకర్, మంచినీళ్ల రాజయ్య, కన్నూరి కుమార్, సమ్మయ్య, పోచయ్య,లింగయ్య, పాల్గొన్నారు.

గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట : సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్‌బాబు

నవతెలంగాణ- ములుగు

అన్నిరంగాల్లో అట్టడుగు వర్గాలను అభివద్ధి చేసిన ఘనత ప్రధాని మోదీ నేతత్వంలోని బీజేపీ ప్రభుత్వానిదేనని, రాష్ట్రపతిగా గిరిజనబిడ్డకు ప్రాధాన్యతనివ్వడం గర్వకారణమని బీజేపీ నేత, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు.బీజేపీ విజయ సంకల్ప యాత్ర గురువారం ములుగు జిల్లాలోని మండలం మల్లంపల్లి నుంచి ప్రారంభమైంది. అనంతరం గట్టమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ములుగులో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, యాత్ర ఇన్‌చార్జి మార్తినేని ధర్మారావుతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సమ్మక్క, సారలమ్మ పేరుతో జాతీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి రూ.900 కోట్లు తమ ప్రభుత్వం కేటాయించిందన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని అన్నారు. జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంకు పార్లమెంటు ఎన్నికల అనంతరం మోదీ శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే దేశం అధోగతి పాలవుతుందని అన్నారు. బీజేపీకి 400 సీట్లు వస్తున్నట్లు సర్వేలు తేల్చాయని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని బీజేపీకి కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకోసం పనిచేయాలని కోరారు. విజయ సంకల్ప యాత్ర ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ వరంగల్, మహబాద్ పార్లమెంట్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకునేలా గిరిజన బిడ్డలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ సంకల్ప యాత్ర సహ ఇన్‌చార్జి చాడ శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, అసెంబ్లీ ఇన్‌చార్జి పి.నరోత్తంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కష్ణవేణినాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే ఆశీర్వచనాలు

నవతెలంగాణ-భూపాలపల్లి

హైదరాబాద్ జెఆర్‌సి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ-పద్మిని కుమార్తె త్రిష-మణికంఠ వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్, వెంకట్ రావు, శ్రీధర్, సురేందర్ ఉన్నారు.

మోదీ పాలనే దేశానికి శ్రీరామరక్ష : ఎమ్మెల్యే హరీష్ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్




మోదీ పాలనే దేశానికి శ్రీరామరక్ష, ఎప్రిల్‌లో జరిగే ఎన్నికల్లో ప్రధానిగా మరోసారి మోదీని ఎన్నుకోవాలని సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. బీజేపీ విజయ సంకల్పయాత్ర గురువారం జిల్లాలోని భూపాలపల్లి నియోజకవర్గంలో సాగింది. భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే హరీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని దర్మరావు మాట్లాడారు. కాంగ్రెస్ 60 ఎళ్ల పాలన చేసిందని దేశానికి ఏమి చేయలేదన్నారు. బీఆర్ ఎస్ నాయకులే రాష్ట్రంలో బీజేపీకి 8నుంచి 12 సీట్లు వస్తాయని అంటున్నారని అన్నారు. మహబూ బాబాద్, వరంగల్ పార్లమెంటు బీజేపీ కైవసం చేసుకుంటుందని ఆశాభావ వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జయపాల్, పార్టీ నాయకులు వెన్నంపల్లి పాపయ్య కన్నం యుగేందర్, ఎరుకల గణపతి, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి, జిల్లా, మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి : బీజేపీ

చిట్యాల : బీజేపీ విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని చిట్యాల మండలం బీజేపీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం విజయ సంకల్ప యాత్రలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వద్దకు మండల కేంద్రం నుండి బైక్ ర్యాలీలో పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా మండల శక్తి కేంద్ర భూత అధ్యక్షులు వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సిరికొండ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని నేరేడుపల్లి, వసంతపూర్ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలలో, అప్పయ్యపల్లెలో గృహప్రవేశ వేడుకలలో గురువారం మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మేడిగడ్డ సందర్శనకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావుతో పాటు పార్టీ శ్రేణులు రోడ్డు మార్గాన వెళుతున్నందున మండలంలోని మాందారపేట స్టేజి వద్ద పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ భాగ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే గౌస్, నాయకులు సంజీవరావు, గణేష్, రాకేష్, సతీష్, విజయ్, రాజేందర్, రవి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



- గోపాల్‌పూర్ రీజియన్ చైర్‌పర్సన్ లయన్ వేణుగోపాల్

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని లయన్స్ క్లబ్ గోపాల్‌పూర్ రీజియన్ చైర్‌పర్సన్ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోపాల్‌పూర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్స్, స్కేల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉన్నప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్ఎస్ ప్రధానోపాధ్యాయులు కె.అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజకుమారి, తులసి, వినయ్, అరుణ, జ్యోతి, ఎలుకరాజు రేణుక, క్రిష్ణవేణి, కమలకుమారి, శోభా, స్వరణముఖి, స్వేత, విజేత, తదితరులు పాల్గొన్నారు.

ఉదారత చాటుకున్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్ హై స్కూల్‌లో 2003-04 ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థులు రూ.8 వేల విలువచేసే కుర్చీలను హైస్కూల్‌కు హెచ్ఎం శ్రీదేవి సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, కవిత, సరస్వతి, రాజేందర్, సునీతా దేవి, సుభద్ర, మున్నిర్ష బేగం, లావణ్య శ్రీను, రామయ్య, నరేందర్, పూర్వ విద్యార్థులు భారతి, ఉమా, కళ్యాణి, అరుణ, నాగేశ్వర్, అరుణ్, రవి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాకకు చెందిన కాంగ్రెస్ నాయకులు చిట్టిరెడ్డి సాంబరెడ్డి భార్య సమ్మక్క అనారోగ్యంతో గురువారం మృతిచెందగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి సందర్శించి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపిటిసి గజ్జి ఐల య్య, నాయకులు దుబాసి కష్ణమూర్తి, మారపల్లి కట్టయ్య, వరదరాజు, చి ట్టిరెడ్డి జంగారెడ్డి పాల్గొన్నారు.

ఫంక్షన్ హాల్‌ని ప్రారంభించిన పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మండల వాసు నిర్మించిన మండల సత్యం నూతన ఎసి ఫంక్షన్ హాల్ ని గురువారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన వెంట ఒడిసి ఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, క్లస్టర్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

టీఎంఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సురేష్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులుగా కందగట్ల సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సురేష్ ఎన్నికతో రాష్ట్రస్థాయిలో జిల్లాకు సముచితస్థానం దక్కింది. ఈ ఎన్నికపట్ల హనుమకొండ టీఎంఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు తౌటం భాస్కర్, బోయినపల్లి మహేష్, కోశాధికారి పుల్లూరి మల్లికార్జున్, కంది శ్రీనివాస్‌రెడ్డి, రఘురామ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందరా చార్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

నవతెలంగాణ-పరకాల

ఇంటర్‌మీడియేట్ వార్షిక పరీక్షలు పట్టణంలోని రెండు పరీక్షా కేంద్రాలైన ప్రభుత్వ, ఎస్‌వి జూనియర్ కళాశాలల్లో గురువారం అధికారులు, పోలీసులు గట్టి బందోబస్తు మధ్య ప్రశాంతంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 277మంది, ఎస్వీ జూనియర్ కళాశాలలో 267 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

బండి సంజయ్‌ని కలిసిన రాజుయాదవ్

నవతెలంగాణ-వేలేరు

ప్రజహిత యాత్రలో భాగంగా మండల కేంద్రం వేలేరుకు సమీపంలోని కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థాన హరిత హోటల్లో బసచేసిన కరీంనగర్ ఎంపి బండిసంజయ్‌ని బీజేపీ మండల అధ్యక్షులు కాంత్రేవుల రాజుయాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

పరీక్షప్యాడ్‌లు పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి తన తండ్రి సామల వీరేశం జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీలత, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సదానందం, హాజీముద్దీన్, రాజబాబు రావు, సత్యప్రసాద్, ఉదయశ్రీ, శేఖర్ బాబు, లీలావతి, యోగిత, కిరణ్మయి, దుర్గ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైకి బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి నూతన ఎస్సై భాధ్యతలు చేపట్టిన గుగులోత్ వెంకన్న ను గురువారం మండలం లోని గోరుగుట్ట తండా మాజీ బానోత్ సర్పంచ్ వెంకన్న నాయక్ మాజీ ఎంపీటీసి మహ్మద్ అలీ, మాజీ సర్పంచ్ రేణుక సాయిలు, చౌటపల్లి సొసైటీ మాజీ చైర్మన్ గంధం బాలరాజులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు నర్సింహా, వీరన్న, మోహన్ నాయక్, ఎంపీటీసీ భాస్కర్, నాయకులు నరసింహ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తేవాలని మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ఎన్ఆర్ఐ లు కొండ ప్రభాకర్, కపాకర్ సోదరులు పరీక్షా ప్యాడులు జామెట్రీ బాక్సులు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో 10 జిపిఏ సాధించాలని అన్నారు. పాఠశాల అభివద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కాసర్ల చంద్రమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌడల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కమలాపూర్

గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కమ్యూనిటీ హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తినీ శ్రీనివాస్ గౌడ్, బాలసాని రమేష్ గౌడ్, దేశిని ఐలయ్య గౌడ్, రమేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జలేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ కాకాజీకాలనీలో నూతనంగా నిర్మించిన జలేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ అర్చకులు జగన్మోహన్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ చైర్మన్ మట్ట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తవ్వకాల్లో జలంలో శివలింగం లభించడంతో కాలనీవాసులంతా కలసి శివుడికి జలేశ్వర స్వామిగా నామకరణం చేసి సుమారు కోటి రూపాయల ఖర్చుతో దేవాలయ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. శివలింగం అమ్మవారు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నంది, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, పెండ్యాల సురేందర్‌రెడ్డి, మట్ట కార్తీక్‌రెడ్డి, రత్న తిరుపతిరెడ్డి, వెన్నపురెడ్డి నరసింహారెడ్డి, మోత్కూరి ఉదయ్ కిరణ్, యానాల వెంకట్ రెడ్డి, భూక్య ప్రతాప్, చీకటి రాజు పాల్గొన్నారు.

మలేరియా కార్మికులకు వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వం పురపాలికల్లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి పెంచిన వేతనాలను అన్ని విభాగాల కార్మికులు, ఉద్యోగులకు వర్తింప చేయాలని కోరుతూ జీడబ్ల్యుఎంసీ యూఎంఎస్ బయాలజిస్ట్ మాధవ రెడ్డి కి తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుల్ల రమేష్, పాశం రవి, డీ.రమేష్, ఏకు సుధాకర్, బలబద్ర రవి, వేల్పుగొండ పరుశరాం, ఈర సురేందర్, అమ్మ విజయ్, అమ్మ వీరయ, కౌటం సుధాకర్, బొమ్మ ప్రవీణ్, బొమ్మ వేణుగోపాల్, మైదా ఆరోగ్యం, కుమ్మరి గౌతమ్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డిఈవో గా బిందు ఎంఈవో స్రవంతి, ప్రధానోపాధ్యాయులుగా భట్టు నిఖిల్ వర్మ, పీడీలుగా జాటోతు శ్యామల, మేడిద అరుణ్, ఉపాధ్యాయలుగా 26 మంది విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు భోదించి ఉపాధ్యాయ వత్తి అనుభవాన్ని పొందారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా న్యాయ నిర్ణేతల ఎన్నికచేసి బహుమతులు ప్రధానంచేసారు. ఈ కార్యక్రమలో పాఠశాల హెచ్ఎం రంగారావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నర్సయ, సుధాకర్, కిషోర్ కుమార్, రమాదేవి, లక్ష్మి, రమేష్, సైదాబి పాల్గొన్నారు.

లారీ ఢీకొని వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-రాయపర్తి

లారీ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వడ్డె సందీప్‌కుమార్ తెలిపిన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన చింతనూరు అండాలు (70) గురువారం ఉదయం చుట్టాల ఇంటికి వెళ్లడానికి ప్రయాణమై బస్టాండ్‌కు వెళ్లే క్రమంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి దాటుతుండగా ఖమ్మం నుండి వరంగల్ వెళుతున్న లారీ వృద్ధురాలిని ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మతురాలి చెల్లెలి కొడుకు ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్ లారీని నిలపకుండా తప్పించుకున్నాడు. దాంతో పోలీసులు నాలుగు బందాలుగా ఏర్పడి లారీ కోసం గాలిస్తున్నట్లు సమాచారం.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యార్థి దశ నుండి వృత్తి నైపుణ్యాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని హెచ్ఎం తారాబాయి రాజిరెడ్డి అన్నారు. నూతనంగా చేరిన విద్యార్థులకు ఒకేషనల్ స్కిల్స్ పెంపొందించడానికి తారాబాయి, విశ్రాంత అధ్యాపకుడు కేదారిలు రెండు కుట్టుమిషన్లను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత, కవిత ,సురేష్ ,పద్మజ, కిరణ్ మై, సునీత, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.